

ప్రభుత్వాల విధానాలు ధరల పెరుగుదల కారణం

మహబూబ్ నగర్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వ విధానాల వలె నేడు నిత్యవసర సరుకుల ధరలు భార్య పెరిగినాయని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు వసంత ఆరోపించారు. శుక్రవారం నిత్యావసర సరుకుల ధరలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించాలంటూ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రధాన కూరగాయల మార్కెట్లో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పెరిగిన కూరగాయల ధరలతో సామాన్యుడికి పెనుబారం మోపినట్టు అవుతుందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని పెరిగిన కూరగాయల ధరను వెంటనే తగ్గించాలని అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుడి నడ్డి విడిచేల వ్యవహరిస్తున్నాయని మహబూబ్ నగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, మండిపడ్డారు. ఈ కార్యక్రమములో మహబూబ్ నగర్ పట్టణ అధ్యక్షురాలు సహజ, సెక్రటరీ అమితా,జడ్చర్ల మండల అధ్యక్షురాలు అనిత రెడ్డి జడ్చర్ల పట్టణ అధ్యక్షురాలు స్వప్న పాల్గొన్నారు.



వైద్యో నారాయణ హరి..

- వైద్యులు మానవ రక్షకులు. ఇది అక్షర సత్యం.
- అందరికీ ఆరోగ్యం ముఖ్యం.
- డాక్టర్ యశోద భాయ్





అనారోగ్యపాలైన వారిని ఆరోగ్యంగా మార్చడం వైద్యుల విధి. ఎంతటి భయంకరమైన వ్యాధుల్లో నుంచైనా బయటికి తీసి ప్రాణాలు కాపాడతారు. మరణానికి చేరువైన వారిని తిరిగి పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేస్తారు వైద్యులు. అలాంటి వైద్యులు నిజంగా ప్రాణాలు రక్షిస్తారు అనడంలో సందేహం లేదు . డాక్టర్స్ డే సందర్భంగా కొన్ని ముఖ్య విషయాలు తెలుసుకుందాం..

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అమ్మ మనకి జన్మనిస్తే.. ఏవైనా ఆరోగ్య సమస్యల నుంచి కాపాడి డాక్టర్స్ మనకి పునర్జన్మని ఇస్తారు. అలాంటి వైద్యులు మన జీవితాల్లో చాలా ముఖ్యం. ఏదైనా జ్వరం వస్తే డాక్టర్ దగ్గరికి పరుగెత్తుతాం. మరేదైనా ఆరోగ్య సమస్య అయినా ఆయన దగ్గరికే, యాక్సిడెంట్స్, ఏవైనా ప్రమాదాలు ఏ ఆరోగ్య సమస్యల నుంచైనా మనల్ని కాపాడతారు వైద్యులు. అందుకే వారికి సంఘంలో ఎక్కువ గౌరవం ఉంటుంది.కరోనా మహమ్మారి లాంటి విపత్కర పరిస్థితుల్లో వైద్యుల సేవలు మరువలేనివి. తమ ప్రాణాలను లెక్క చేయకుండా మరీ రోగుల ప్రాణాలను కాపాడారు. వైద్యులు. సాధారణంగా ఓ రోగం తగ్గాలంటే మందులు అవసరం.. దాని నుంచి పూర్తిగా కోలుకోవాలంటే వైద్యుల సహకారం అవసరం. వారిచ్చే ధైర్యంతోనే పేషెంట్స్ త్వరగా ఆరోగ్య సమస్యల నుంచి బయట పడతారు. మనం ఆరోగ్య సమస్యల గురించి బాధపడుతుంటాం. దీని గురించి ఎన్నో ఆలోచిస్తాం. ఇలాంటి సమయంలో వైద్యులు మనకి ధైర్యం చెప్పడమే కాకుండా ఆ సమస్యల నుంచి బయటపడేలా చేస్తారు. ఇందుకోసం మనం ముందుగా మన సమస్య ఏంటి.. అనేది పూర్తిగా డాక్టర్స్‌కి చెప్పాల్సి ఉంటుంది. మరో ముఖ్య విసయం ఏంటంటే డాక్టర్స్ దగ్గర ఎప్పుడు అబద్ధం చెప్పకూడదు. దీని వల్ల మన అనారోగ్యాన్ని మనమే తెచ్చుకున్నవారవుతాం.

డాక్టర్స్ డే ఎందుకు జరుపుకుంటారంటే..

డాక్టర్స్ డే ప్రతి సంవత్సరం జూలై 1న జరుపుకుంటారు. దీనిని మొదటగా 1991న జరుపుకున్నారు. అప్పట్నుంచి ప్రతి సంవత్సరం ఈ రోజుని జరుపుకుంటారు. మరి ఇలా ఎందుకు జరుపుకుంటారో ఇప్పుడు చూద్దాం. పశ్చిమబెంగాల్ రెండో ముఖ్యమంత్రి అయిన డాక్టర్ బిధన్ చంద్ర రాయ్‌కి గౌరవార్థం ఈ రోజుని జరుపుకుంటారు. ఆయన 1882 జూలై 1న జన్మించి 1962 జూలై 1 న మరణించారు. డాక్టర్ బిధన్ చంద్ర రాయ్ తన సర్వీసుల్లో ఎంతో మంది పేదవారికి ఉచితంగా వైద్యం చేసేవారు. ఆయన చేసిన సేవలకు గానూ ఆయన పుట్టిన రోజున ఈ రోజున జరపుకుంటారు. ఆయన చేసిన సేవలకు గాను భారత్ రత్న లభించిది.

ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించడమే లక్ష్యం



రాష్ట్ర ప్రభుత్వం వైద్యం పట్ల అనేక చర్యలు తీసుకుంటుంది. కార్పొరేట్ స్థాయిలో పేదలకు వైద్యాన్ని అందిస్తున్నాం. ముఖ్యంగా కాన్పులు నార్మల్ డెలివరీల విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఆర్తో చిన్నపిల్లల వైద్యం అందుబాటులోకి వచ్చింది. 300 జనరల్ 200 ఆర్తో శస్త్ర చికిత్సలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల అందుబాటులోకి వచ్చింది. నిపుణులైన డాక్టర్లు ఉన్నారు. డయాలసిస్ వంటి రోగులకు చికిత్సలు అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఆధునిక వైద్యాన్ని బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఉపయోగించుకోవాలని కోరుకుంటున్నాం.

ఆర్ రఘు , సూపరిండెంట్ జిల్లా వైద్యశాల నాగర్ కర్నూల్.

నాన్న ప్రోత్సాహంతోనే వైద్యవృత్తులోకి....



నేను మా నాన్న ప్రోత్సాహంతో వైద్య వృత్తిలో చేరాను. మా నాన్న బద్రు ఫార్మసిస్ట్ గా లింగాల ప్రాంతంలో పేదలకు వైద్య సేవలు అందించేవారు. అందుకే మా నాన్న అడుగుజాడల్లో ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరచడానికి మెడిసిన్ లో చేరాను. ప్రభుత్వ ఆసుపత్రికి కల్వకుర్తిలో అత్యవసర పరిస్థితుల్లో 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్నాం. ఈ క్రమంలో మూడుసార్లు అవార్డులు తీసుకున్నాం. ఇంకా అనేక ప్రశంసా పత్రాలు అందుకున్నాను. నేను ఇప్పుడు సివిల్ సర్జన్ డాక్టర్ గా ప్రజల మన్ననలను పొందుతున్నాను.అరుదైన చికిత్సలు చేస్తూ పేద ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నాను. క్యాన్సర్ కంతీ కుటుంబ నియంత్రణ టీబీ షుగర్ తదితర వ్యాధులకు చికిత్స చేసి నయం చేస్తున్నాను. ఒక నెలలో కల్వకుర్తిలో 165 ఫ్యామిలీ ప్లానింగ్ లు చేసి రాష్ట్ర ప్రభుత్వంచే అవార్డులు అందుకున్నాం. ప్రజలు వైరల్ ఫీవర్ నుండి జాగ్రత్త గా ఉండాలి. ఆహారం నీళ్లు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా గర్భిణీ లు ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అందించే వైద్యాన్ని ఆసరాగా తీసుకొని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలి.

డాక్టర్ యశోద భాయ్, ప్రభుత్వ ఆసుపత్రి కల్వకుర్తి

స్వీపర్ల అర్ధ నగ్న ప్రదర్శన

- మంత్రులు స్పందించాలి
- ప్రభుత్వం మొండి వైఖరి విడాలి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

స్కూల్ స్వీపర్లు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఐదవ రోజు అర్ధ నగ్న ప్రదర్శన చేశారు. శుక్రవారం ధర్నా చౌక్ లో జరిగిన కార్యక్రమంలో అర్ధ నగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్కూల్ స్వీపర్లు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 26 నుండి మహబూబ్ నగర్ లో నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నామని తెలిపారు. 5వ, రోజు గడుస్తున్నా జిల్లా మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా నేడు స్వీపర్లు అర్ధ నగ్న ప్రదర్శనను చేపట్టారు. తమ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వము, జిల్లా మంత్రులు మొండి వైఖరి వదలాలని వారు కోరారు. లేనియెడల ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. స్వీపర్ పోరాటానికి సంఘీభావంగా టీ ఎఫ్ టీ యూ జిల్లా అధ్యక్షులు పి విజయ్ కుమార్, జిల్లా నాయకులు బాలకృష్ణ, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ కురుమూర్తి, పట్టణ నాయకులు రాజ్ కుమార్, కెవిపిఎస్ నాయకులు ఆదివిష్ణు, యుటిఎఫ్ నాయకులు వెంకటేష్, బీసీ టీపీ (బీసీ ఉపాధ్యాయ సంఘం) అధ్యక్షులు రాఘవేందర్, ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సూపర్ ల పోరాటానికి తమ సంఘం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వము 162 రూపాయల వేతనంతో, కొందరికి నాలుగు వేల రూపాయల వేతనంతో శ్రమ దోపిడిని చేస్తుందని, వెట్టి చాకిరి చేయించుకుంటుందని విమర్శించారు. ఇటువంటి అమానవీయ చర్యలు విడనాడాలని హితవు పలికారు . ఈ కార్యక్రమం లో తెలంగాణ స్వీపర్ల సంఘం నాయకులు గట్టన్న, చంద్రాయుడు, బాలగౌడ్,ఆంజనేయులు, నరసింహులు,జయమ్మ, జమీల్ పాషా, వెంకటమ్మ, రామేశ్వరి, వెంకటయ్య, బాలరాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామానికి చెందిన యాదవ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో దాదాపు 40 మంది యువకులు పార్టీలో చేరారు. అనంతరం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గ్రామాలను అభివృద్ధి చేయటంతో పాటు యువకులకు సహ సహకారాలు అందించడంతో అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధిని చూసి యువకులు ప్రజలు బిజెపి .కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. ఎల్లవేళలా మీకందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ- మహమ్మదాబాద్

మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామానికి చెందిన గుండాల రాములు అనారోగ్యంతో మృతి చెందాడు.విషయాన్ని పరిగి మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు టి రామ్మోహన్ రెడ్డి విషయాన్ని తెలుసుకుని తాను అందుబాటులో లేకపోవడంతో మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం నారాయణ ద్వారా మృతుని కుటుంబానికి రూ. 5 వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని చేశారు. కార్యక్రమంలో గోపాల్ రెడ్డి,గండిటి చంద్రయ్య, గుండాల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఓ దళిత కమ్యూనిస్టు జ్ఞాపకాలు పుస్తకావిష్కరణ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో బీచుపల్లి అధ్యక్షతన దళిత కమ్యూనిస్టు జ్ఞాపకాలు అనే పుస్తకాన్ని ఆర్డీఓ రాములు శుక్రవారం ఆవిష్కరించారు. ప్రజాశక్తి మాజీ సంపాదకులు, సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్ వినయ్ కుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు రామచంద్ర బాబాజీ మోరే 1903లో మహారాష్ట్రలో జన్మించి దళితుల పరిస్థితిని ఎత్తు చూపారన్నారు. సమాజంలో అన్ని వర్గాలు మార్పు చెందుతేనే సమాజం అభివృద్ధి చెందుతుందని పోరాటాలు చేశారన్నారు ప్రజా సేవకుడిగా కమ్యూనిస్టుగా ఆయన ఎనలేని సేవలు చేసినట్లు విద్యారంగానికి ఎంతో కృషి చేశారన్నారు పాట గాడిగా నటుడిగా ఎంతో ప్రాచుర్యం పొందా రన్నారు కమ్యూనిస్టుల్లో కూడా అంటరానితనం ఉండటాన్ని రూపు మాపా రన్నారు. ఆయన చదువులో ఎంత ఎంతో చురుకుగా ఉండేవాడని దళితుడు కావడం పట్ల ఆయనకు పాఠశాలలు అడ్మిషన్ ఇవ్వలేదని ఆయన చురుకుదనాన్ని చూసి అడ్మిషన్ ఇచ్చారన్నారు. ఆయన ఒక ఓటర్లను ప్రారంభించి దళితుడు చేసిన చాయ్ తాగడాన్ని సంచలనంగా మార్చారన్నారు. దళితులను ఐక్యం చేసి చెరువుల్లో కూడా నీటిని తాగించారన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం సహకారంతో రాష్ట్రంలో పలుచోట్ల జనరిక్ మెడికల్ షాపులు ప్రారంభించినట్టు తెలిపారు. మేదో వికాసాన్ని పెంపొందించేందుకు ఆయా షాపుల్లో పుస్తకాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రామచంద్ర బాబాజీ మోరే తన అనుభవాలను మరాఠీలో పుస్తకం గా రాశారు ఆయన రాసిన పుస్తకాన్ని తన కుమారుడు సత్యేంద్ర మోరే ఆంగ్లంలోకి పుస్తకాన్ని అనువదించాడు అదే పుస్తకాన్ని ప్రజాశక్తి పూర్వపు సంపాదకులు సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్ వినయ్ కుమార్ తెలుగులోకి అనువదించాడు. కార్యక్రమం లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ, టీఆర్ఎస్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు,బీసీ ఉద్యమ నాయకులు మధు సూదన్ బాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, బీఎస్పీ నాయకులు వెంకట్ రెడ్డి, టీపీఎఫ్ నాయకులు ప్రభాకర్, తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు ఇక్బాల్ పాషా పాల్గొన్నారు.

ఆభరణాల షోరూం మల్లా బార్

- మైన్ డైమండ్ షో ను ప్రారంభం
- జడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి



నవ తెలంగాణ-మహబూబ్‌నగర్

వేగంగా అభివృద్ధి చెందుతున్న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఆడవాళ్ళ ఆభరణాల షోరూం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ లో కావలసిన ఆభరణాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మల్లా బార్ గోల్డ్ మరియు డైమండ్ షోరూమ్ లో వారం రోజులపాటు నిర్వహించే మైన్ డైమండ్ షోను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆభరణాలు కొనుగోలు చేసేందుకు ఈ జిల్లా నుండి ప్రజలు హైదరాబాద్ ప్రాంతానికి వెళ్లే వారని ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయిందని తెలిపారు. ఇక్కడే మల్లా బార్ షోరూమ్ లో ఒక్క వస్తువు కొనాలనుకునే వారికి 10 రకాల ఆభరణాల అందాలు కనిపిందులు చేస్తున్నాయని తెలిపారు. వారం రోజులపాటు నిర్వహించే ఈ షోలో జిల్లాలోని మహిళా మణులందరూ తప్పక సందర్శించి మీకు నచ్చిన ఆభరణాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. స్టోర్ హెడ్ శరత్ మాట్లాడుతూ మా షోరూం ప్రపంచంలో అతిపెద్ద జూవేలరి సంస్థ అని ఈ వారం రోజులపాటు డైమండ్ షోలో మహిళలు ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు ప్లాంటినం ఆభరణాలు అందుబాటులో ఉన్నాయన్నారు. జూన్ 30 నుండి జూలై 5వ తేదీ వరకు ఈ షో రూమ్ లో ఈ ఆభరణాలు ఉంటాయన్నారు. కస్టమర్లకు ఖచ్చితమైన తయారీ ధర రాళ్ల బరువు నికర బరువు ఆభరణాల రాల విలువతో కూడిన పారదర్శక ధరలు పట్టిక ఉంటుందన్నారు. మా దగ్గర కొనుగోలు చేసే వారికి జీవితకాల ఉచిత నిర్వాణ సౌకర్యం పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు 100% విలువైన మార్పిడి శూన్యంతో కూడిందిగా కల్పిస్తామన్నారు. ఉమ్మడి జిల్లాలోని మహిళా వినియోగదారులందరూ ఈ వారం రోజుల పాటు సాగే షోలో పాల్గొని మా ఆతిథ్యం స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ- మహమ్మదాబాద్

మహమ్మదాబాద్ మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామానికి చెందిన గుముడాల రాములు అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి విషయాన్ని తెలుసుకుని తనవంతు సహాయం అంత్యక్రియలకు ఆర్థిక సహాయాన్ని తాను అందుబాటులో లేకపోవడంతో స్థానిక సర్పంచ్ పెరికిటి వెంకట్రాంరెడ్డి ద్వారా మృతుని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామకృష్ణ,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు హనుమంతు గౌడ్,అంజిలయ్య, కురువ్వ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినయోగదారులకు, రైతులకు విజ్ఞప్తి

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో గల 132/11 కెవి సబ్ స్టేషన్ లో మరమ్మతులు ఉన్నందున మండల విద్యుత్ అధికారి రామ్ చందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటి, రెండు తేదీలలో బాలానగర్, రాజాపూర్. నవాబ్ పేట మండలాలకు సర్వర అయ్యే 132 కేవీ విద్యుత్ లైన్స్ కు అదనంగా విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేస్తున్న కారణంగా మూడు మండలాల పరిధిలోని 3ఫేస్ విద్యుత్ సర్వరా లో మార్పులు ఉంటాయని తెలిపారు. సోమవారం యదాతడంగా విద్యుత్ సరఫరా కొనసాగుతుందని తెలిపారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి నమోదు చేసుకోవాలి

కందనూలు : జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కా రానికి ఆన్‌లైన్‌లో ప్రతిపాదనలు పంపాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ మరియు ఎయిడెడ్, పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యా యులు ఈ అవార్డుకు అర్హులు.%national awardstoteachers.education.gov.in% అనే వెబ్ సైట్ లో15.07.2023 తేదీ లోపు నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరములకు జిల్లా సైన్స్ అధికారి కృష్ణా రెడ్డి(9989921105)ని సంప్రదించాలని ఆయన కోరారు.

మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సల్వాది వెంకటయ్య

పెద్దకొత్తపల్లి : మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా సల్వాది వెంకటయ్యకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చిక్కుడు వంశీకృష్ణ, ఏఐసీసీ జాతీయ ఓబీసీ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా నూతన మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సల్వాది వెంకటయ్య మాట్లాడుతూ తనకు బాధ్యతలు పెరిగాయని తన నమ్మి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ తాను కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తానని ఆయనఅన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లెపల్లి జగన్, కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ప్రెసిడెంట్ రాము యాదవ్, జిల్లా మైనార్టీ సమన్వయ కార్యదర్శి ఫరీద్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌వి బాద్యరహిత మాటలు

- ప్రభుత్వ ఆస్పత్రుల్లో వసతులు కరువు
- వడ్యాల రైతుల బాధ్యత ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు అర్ ఎస్ ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-జడ్చర్ల

కళాకారుడు రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సాయి చందుకు నివాళులర్పించేందుకు వచ్చిన రాష్ట్ర మంత్రి కేటీఆర్ సాయి చందు హైదరాబాదులో ఉంటే బతికే వాడని బాధ్యతారాహితమైన మాట లను మాట్లాడడం సరికాదని బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యశాల లలో మెరుగైన వైద్యం అందిస్తున్నామని గొప్పలు చెప్పే నాయకులు మరి బిఆరెస్ పార్టీ నాయకుడు రాష్ట్ర చైర్మెన్ పదవిలో ఉన్న వ్యక్తి కి నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రిలో వైద్యం అందక కుటుంబ సభ్యులు ప్రయివేటు ఆసుపత్రికి తరలిస్తే అక్కడ సరైన వైద్యం అందక పోవడంతో మరణించడం బాధాకరమని అధికార ంలో ఉన్న వాళ్ళకే ఇలాంటి పరిస్థితి ఉంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రజలు హైదరాబాద్ లో ఉండాలా అని విమర్శించారు. మొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న, తెలంగాణ ఉద్యమకారుడు గూడ అంజన్న, ఇప్పుడు మరణించిన సాయి చందు ఎవరికి కూడా ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు ఎందుకు చేయలేదని సినిమా తరాలకు మాత్రం చేస్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆరేస్, బీజేపీ పార్టీలను మోస్తున్న బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకులకు ఇలాంటి అవమానాలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి భూస్వాములు, పెట్టుబడి దారులు లేని ఏకైక పార్టీ బీఎస్పీ అని రాష్ట్రంలో నిశ్శబ్ద యుద్ధం నడుస్తుందని ప్రజలు బీఎస్పీ పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో బట్టి విక్రమార్క ముఖ్యమంత్రి అయిన కూడా ఎం ఒరిగేది లేదని ఆయనకు సీఎల్పీ పదవి ఇస్తేనే అందులో ఉన్న నాయకులు రాజీనామా చేశారన్న విషయం అందరికి తెలుసునని అన్నారు. కేవలం బీఎస్పీ తోనే రాష్ట్రంలో ప్రజలకు బడుగు బలహీన వర్గాల వారికి న్యాయం జరుగుతుందన్నారు. వడ్యాల రైతుల అన్యాయం జరిగితే ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దే బాధ్యత అని అన్నారు. ఐకెపి కేంద్రాలలో వడ్లు అమ్మితే అక్కడ తరుగు తీసి నాకా మిల్లులో మళ్ళీ ఎందుకు తరుగు తిస్తారని ప్రశ్నిస్తే వడ్లు తీసి విసిరేస్తార అని అన్నారు. ఇలాంటి విధానాలు మంచివి కాదని త్వరలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

మలద్వారం సమస్యలకు ఆయుర్వేధ పరిష్కారం

- డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ పవన్ కుమార్
- ధన్వంతరి ఆయుర్వేద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ పవన్



మలద్వారం సమస్యలకు ఆయుర్వేదంలో ఒకటి పరిష్కారాలు ఉన్నాయని ధన్వంతంగా ఆయుర్వేదం అంటే స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ పి.పవన్ కుమార్ తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవ తెలంగాణతో ఆయుర్వేద చికిత్సపై పలు విషయాలను వెల్లడించారు. ప్రతి మనిషికి అవయవాలతోపాటు నరాలన్నీ సక్రమంగా పని చేసినప్పుడే ఎలాంటి సమస్యలు రావని తెలిపారు.

నవతెలంగాణ - వనపర్తి

నవతెలంగాణ : మొలలు ఏర్పడదానికి కారణాలు ఏమిటి ?

డాక్టర్ పవన్ కుమార్ : మొలలు ఏర్పడడానికి ప్రధానంగా మలబద్ధకం ఏర్పడటం. రాత్రి భోజనం లేటుగా చేయడం, ఎక్కువగా కూర్చోవడం, మాంసాహారం ఎక్కువగా తీసుకోవడం, మద్యపానం అజీర్ణం, పేగు వ్యాధులు, కారం, మసాలా ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వంటివి ప్రధాన కారణలున్నాయి.

నవతెలంగాణ : లక్షణాలు ఎలా ఉంటాయి?

డాక్టర్ పవన్ కుమార్ : మనలో ఉన్న వ్యక్తులకు నమస్కారం వద్ద నొప్పిగా ఉండటం, మొలల దగ్గర మంటగా ఏర్పడడం, దురద కలిగించడం, రక్తస్రావంతో కూడిన మలం రావడం, ఉబ్బినట్లు ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

నవతెలంగాణ : బాధితులకు స్వయం నివారణ చర్యలను వివరించండి?

డాక్టర్ పవన్ కుమార్ : మొలలు కలిగిన వ్యక్తులు ప్రధానంగా మాంసాహారం మసాలాలు కలిగిన ఆహారం తగ్గించడం మంచిది. అలాగే ఆకుకూరలు పండ్లు ఎక్కువగా ఆహారంలో ఉండేటట్లు చూసుకోవాలి.

నవ తెలంగాణ : ఆయుర్వేద వైద్యంలో పరిష్కార మార్గాలు తెలపండి?

డాక్టర్ పవన్ కుమార్ : త్రిఫల చూర్ణం పొడిని ప్రతిరోజు రాత్రి సమయంలో గోరువెచ్చని నీళ్లలో ఒక స్పూన్ కలుపుకొని తాగాలి.వీటితోపాటు కాసిసాదీ తైలంను రెండు మిల్లీలీటర్లు తీసుకొని మన ద్వారంలో పంపించాలి. జాత్యాది తైలంను రెండు మిల్లీలీటర్లు మలద్వారంలో పంపించాలి.

నవ తెలంగాణ : ఫిస్టులా ఎందుకు వస్తుంది వివరించండి?

డాక్టర్ పవన్ కుమార్ : ఫిస్టులా అంటే మలద్వారం వద్ద కలిగే చీముగడ్డ. మలద్వారం పక్కన రెండు సెంటీమీటర్ల దూరంలో కురుపుగడ్డ లేదా చీముగడ్డలా ఫిస్టులా వస్తుంది. అలా కాకుండా ఫిషర్, పైల్స్ వచ్చినప్పుడు సరైన చికిత్స తీసుకోకుంటే మళ్లీ రాదు.

నవ తెలంగాణ : ఫిస్టులా లక్షణాలు ఏ విధంగా ఉంటాయి?

డాక్టర్ పవన్ కుమార్ : మలద్వారం నుండి లేదా మలద్వారం పక్కన చీము కారడం చూడవచ్చు. ప్రతి ప్రతి 15 రోజులకు ఒకసారి చీము కారుతుంది. చీము కారడానికి ముందు పేతురు వద్ద ఎక్కువగా నొప్పి ఏర్పడుతుంది.

నవతెలంగాణ : ఫిస్టులాకు ఆయుర్వేదంలో చికిత్స విధానం ఏమిటి?

డాక్టర్ పవన్ కుమార్ : క్షారసూత్ర అనే మెడికేటెడ్ అప్లైడ్ దారం ద్వారా ఈ పోస్టులకు క్షారసూత్ర చికిత్స చేస్తాం. ఈ దారం ప్రతి ఐదు లేదా ఏడు రోజులకు ఒకసారి మార్చడం జరుగుతుంది.

నవతెలంగాణ : ఫిషర్ నివారణకు చికిత్స విధానం తెలపండి?

డాక్టర్ పవన్ కుమార్: మనం గట్టిగా రాకుండా చూసుకోవాలి. ఫిష్చాట్ల మలవిసర్జనకు ముందు మలవిసర్జన తర్వాత చేయాలి. జాత్యాది మృతం అనే ఆయింట్మెంట్ మలద్వారంలో మలవిసర్జన తర్వాత అప్లై చేయాలి. అధిపతికరం చూర్ణం రాత్రి ఒక స్పూన్ గోరువెచ్చని నీటిలో కలిపి తీసుకోవాలి. అభయారిష్ట సిరప్ ను 30 మిల్లీలీటర్లు తీసుకొని నీటిలో కలుపుకొని తాగాలి.

బీఎస్పీ జిల్లా అధ్యక్షునికి ఘనంగా సన్మానం

నవతెలంగాణ -తాడూర్

తాడూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ సమావేశ మందిరంలో తాడూర్ మండల అంబేద్కర్ భవన్ లో యువజన సంఘం నాయకులు గడ్డం బంగారయ్య, చింత సత్తిలు నూతనంగా నాగర్ కర్నూలు జిల్లా బిఎస్పీ పార్టీకి అధ్యక్షునిగా ఎన్నికైన పృథ్వీరాజ్ సుజాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి నమోదు చేసుకోవాలి.కార్యక్రమంలో మాట్లాడుతూ బహుజన భావజాలం పెంపొందించడానికి అహర్నిశలు కృషి జిల్లా అధ్యక్ష పదవి పొందడం హర్షనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఎస్పీ మండల ఇంచార్జ్ దేవదాస్ ముదిరాజ్ బీఎస్పీ నాయకులు మహేష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పరశురాములు, రాజు, రమేష్, గడ్డం జంగయ్య యాదవ్, కళ్యాణ్, నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు



మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి : అడిషనల్ ఎస్పీ

వనపర్తి రూరల్ : మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అడిషనల్ ఎస్పీ షాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకొని వనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుంచి బాయ్స్ గౌండ్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ ఎస్పీ హాజరై మాట్లాడుతూ డ్రగ్స్‌కు యువత బానిసై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై అనునిత్యం దృష్టిపెట్టాలని సూచించారు. పోలీస్ శాఖ జిల్లాలో డ్రగ్స్, గంజాయి నివారణ పట్ల యువతకు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2023లో వనపర్తి జిల్లాలో గంజాయి కి సంబంధించి ఒక కేసు నమోదయ్యిందని ఇందులో ఒకరిని అరెస్టు చేయడంతో పాటు 200 గ్రాముల గంజాయిని సీజ్ చేయడం జరిగిందని అన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్య రహిత తెలంగాణ నిర్మాణానికి మిషన్ పరివర్తన ఉద్యమంలో మనమంతా పాల్గొందాం. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ఐక్యంగా త్రికరణ శుద్ధిగా ప్రతిజ్ఞ చేద్దాం. పౌరునిగా నేను మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమ సైనికుడిగా మారుతాను. మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉన్నానని గంభీరంగా ప్రకటిస్తున్నాను. వాటి దుష్ప్రభావాలపై నేను సమాజంలోని నా తోటి పౌరులకు అవగాహన కల్పిస్తాను మాదకద్రవ్యాల రహిత తరాన్ని నిర్మూలించడంలో త్రికరణ సిద్ధిగా పనిచేస్తానని ప్రమాణం చేయించారు.

రోడ్డు విస్తరణకు సహకరించాలి : కలెక్టర్



వనపర్తి : వనపర్తి - పెబ్బేరు రోడ్డు విస్తరణకు వ్యాపార సముదాయం యజమానులు సహకరించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కోరారు. శుక్రవారం రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్ సాయంత్రం ఆర్డీవో కార్యాలయంలో పెబ్బేరు రోడ్డుకు ఇరువైపుల ఉన్న వ్యాపార సంస్థల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనల మేరకు రోడ్డు హద్దును వదిలేసి తమ స్థలం వరకు షాపులు ఉండాలని ఏదైతే ఆక్రమణలు చేశారో వాటిని స్వచ్ఛందంగా వదులుకోవాలని సూచించారు. పట్టణ అభివృద్ధి రాబోయే కాలాన్ని దృష్టిలో పెట్టుకొని రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. వ్యాపారులు ఇందుకు సహకరించాలని కోరారు. ఆర్డీఓ పద్మావతి, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, షాపు యజమానులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ -4 పరీక్షలకు సర్వం సిద్ధం : కలెక్టర్

నవ తెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లాలో జూలై, 1న నిర్వహించే గ్రూప్ - 4 పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గ్రూప్ -4 నిర్వహణ తీసుకోవాల్సిన జాగ్రత్తల పై జూమ్ మీటింగ్ నిర్వహించగా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. వనపర్తి జిల్లాలో గ్రూప్ 4 పరీక్షలు 13,648 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని సదుపాయాలతో కూడిన 46 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు అనుభవజ్ఞులైన చీఫ్ సూపరింటెండెంట్‌లు, లైజన్ ఆఫీసర్లు, రూట్ అధికారులను నియమించుకోవడం జరిగిందన్నారు. ఇన్విజిలేటర్లకు పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి నియమ నిబంధనల పై అవగాహన కల్పించినట్లు వివరించారు. ఉదయం 10 గంటలకు మొదటి పేపర్, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి రెండవ పేపర్ పరీక్ష ప్రారంభమవుతుందని, ఉదయం పరీక్షకు అభ్యర్థులను ఉదయం 8.30 నుంచి 9.45 వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందన్నారు. తర్వాత ఒక నిమిషం ఆలస్యం చేసిన పరీక్ష కేంద్రంలో అనుమతించటం జరగదన్నారు. మధ్యాహ్నం పరీక్షకు 1.30 నుంచి 2.15 వరకు అనుమతించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకోవాలని సూచించారు. ఎవరైనా అభ్యర్థులకు హాల్ టికెట్ పై ఫోటో కనిపించని పక్షంలో 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోల పై గెజిటెడ్ అధికారితో సంతకం చేయించుకొని తీసుకువెళ్లాలన్నారు. ప్రతి అభ్యర్థి తన హాల్ టికెట్ తో పాటు అదనంగా ఒక గుర్తింపు కార్డును విధి గా వెంట తీసుకువెళ్లాలని తెలిపారు. దివ్యంగులు పరీక్ష స్వయంగా రాయలేని వారి కోసం పరీక్ష కేంద్రంలోనే సహాయకులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వారు వారి వెంట మరొకరిని తీసుకురావాల్సిన అవసరం లేదన్నారు. గ్రూప్ 4 పరీక్షకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే హెల్ప్ లైన్ నెంబర్ 08545-233525 కు ఫోన్ చేయాలని తెలియజేశారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. రూట్ ఆడిసర్లు సకాలంలో చేరుకొని పరీక్షలు సజావుగా నిర్వహించే విధంగా పూర్తి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించటం తో పాటు 144 సెక్షన్ అమలు, జిరాక్ష్ సెంటర్లు మూసి ఉంచేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలను చేరుకునే విధంగా ప్రత్యేక రూట్లలో బస్ లు నడిపేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, సెక్షన్ సుపరిండెంట్ రమేష్ రెడ్డి, సైతం జూమ్ మీటింగ్‌లో పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి..

పారిశుధ్య కార్మికులు పారిశుధ్య పనులు సజావుగా



నిర్వహించడంతో పాటు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రం మున్సిపాలిటీ పరిధిలోని 26,29,33వ వార్డులలో తిరుగుతూ పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సంద్భంగా కలెక్టర్ పారిశుధ్య కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను సైతం అడిగి తెలుసుకున్నారు. ఉదయాన్నే తడి,పొడి చెత్త వేరు వేరుగా సేకరించాలని, ఎవరైనా ఇళ్ల నుంచి తమ చెత్తను, ప్లాస్టిక్ ను మురుగు కాలువలో పడేస్తే అలాంటి వారిని గుర్తించి అపరాధ రుసుం వసూలు చేయాలని సూచించారు. కార్మికులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, 15రో జులకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి 15 రోజులకు మునిసిపాలిటీ ఆవర ణంలోనే హెల్త్ క్యాంపు పెడతామని, అక్కడే వైద్య పరీక్షలు చేసుకోవాలన్నారు. ప్రతినెల జీతం పడుతుందా లేదా అనీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ భవనాన్ని, టౌన్ హాల్, లలితకళా తోరణం భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని, నాణ్యతలో లోపం లే కుండా చూసుకోవాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంబడి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మున్సిపాలిటీ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి ఉన్నారు.

గడప గడపకు సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే



ఆత్మకూరు : గడప గడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గడప గడపకు కేసీఆర్ పథకాల అందుతున్నాయని అలాంటిది నిన్న ఆత్మకూరు పట్టణంలో కొందరు కేంద్ర ప్రభుత్వ నాయకులు పరోక్షంగా బీజేపీ నాయకులపై విమర్శలు చేశారని, రాష్ట్ర ప్రభుత్వ నేతలను విమర్శించడం తగదని అన్నారు. అభివృద్ధి చేసే వారిని విమర్శిస్తే భవిష్యత్‌లో పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. అదేవిధంగా సోయి లేకుండా మాట్లాడడం సబబు కాదని విమర్శించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నియంత్రణలో ఉండే వాటికి ధరలు పెరిగినాయని గుర్తు చేశారు. యూరియా, డీఏపి ,సిలిండర్, ధరలు పెరిగాయని పేర్కొన్నారు. తెలంగాణ మెడికల్ కాలేజీలు ఒక కాలేజీ కూడా ఇవ్వలేదని, కనీసం ఒక నర్సింగ్ కాలేజ్ కూడా ఇవ్వలేదని విమర్శించారు. రామమందిరం నిర్మాణానికి చందాలు ఇచ్చిన రాముడు గుడి ఎక్కడ ఉందని అన్నారు. దేశం మొత్తం చందాలు ఇస్తుంటే అందులో భాగంగా నేను కూడా ఇచ్చినట్లు పేర్కొన్నారు. అనంతరం 90 మందికి కళ్యాణ ,లక్ష్మి షాదీ ముబారక్, 8 గురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం లబ్దిదారులతో కలిసి సహ సంక్షిప్త భోజనం చేశారు. ఈ కార్యక్రమంలోతాహసీల్దార్ సింధుజ, మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు ,మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, జెడ్పీటీసీ శివరంజని, ఎంపీటీసీలు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే లక్ష్యం

- అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం
- సీసీ రోడ్డు పనుల ప్రారంభం



అయిజ : గ్రామాల అభివృద్ధే లక్ష్యం అని అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్. వీ.ఎం.అబ్రహం అన్నారు. శుక్రవారం మండలంలోని వేణు సోంపురం గ్రామంలో రూ.9 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసి పనులను ఎమ్మెల్యే , సర్పంచ్, కే నర్సాజీ. ఉప సర్పంచ్.ఎండీ రఫీ కలిసి ప్రారంభించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకుడు శివన్న ఎమ్మెల్యేను శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ సీఎం కేసీఆర్ హయాంలో గ్రామాలు అభివృద్ధిలో దూసుకు పోతు న్నాయని అన్నారు. గ్రామాల్లో తాగునీరు, విద్యుత్, రహదారుల సమస్యలు బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే తీరాయన్నారు. సీసీ రోడ్ల ఏర్పా టుతో కాలనీల్లో రహదారుల సమస్య తొలిగిపోయిందన్నారు. ఇప్పటివరకు వేణు సోంపురంగ్రామంలో రూ.36 లక్షలతో సీసీ రోడ్లు వేయడం జరగిందని తెలిపారు. అదేవిధంగా ప్రతి గ్రామానికి రోడ్లు వేయడం ద్వారా అభివృద్ధికి బాటలు వేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు..ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, టీ ఆర్ ఎస్ నాయకులు, అజయ్ అన్న సేవా దళం సభ్యులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

రేవల్లి పోలీస్‌స్టేషన్ తనిఖీ



రేవల్లి : వార్షిక తనిఖీలో బాగంగా స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ రక్షిత కె మూర్తి శుక్రవారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలిస్తూ పోలీస్ స్టేషన్ అవరణలో మొక్కలు నాటారు.అతర్వాత పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ఎస్.ఐ. శివకుమార్ ఎస్పీకి వివరించారు, అనంతరం ఎస్పీ అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేస్తూ విధుల పట్ల అంకితాభావంగా ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని అన్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత అని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. రెవల్లీ పోలీస్ స్టేషన్ పరిదిలో అనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిపించినా వెంటనే తనిఖీ చేయాలని సూచించారు. అక్రమ మార్గంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్ఠంగా పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు, అలాగే నకిలీ విత్తనాలపై గట్టి నిఘా ఉంచాలన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాల నివారించడానికి కృషి చేయాలని తెలిపారు, ప్రజలు ఎలాంటి సమాచారమైనా డయల్ - 100 ద్వారా తెలుపవచ్చు అని సూచించారు. రోజు ఉదయం, సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించగా, రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణ , గ్రామాల్లోని ప్రజ లకు, ప్రజాప్రతినిధులకు , యువకులకు గ్రామాల వీపీఓలు, పోలీస్ అధి కారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ ఆనంద్ రెడ్డి , వనపర్తి సీఐ మహేశ్వర్ , సిబ్బంది పాల్గొన్నారు.

ఏకకాలంలో రుణమాఫీ : మాజీ మంత్రి



పెబ్బేరు : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని మాజీ మంత్రి చిన్నారెడ్డి అన్నారు. పెబ్బేరు మండలంలో శుక్రవారం సూగూరు గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ వర్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీలను ఏర్పాటు చేయగ నూతన గ్రామ కమిటీలను మాజీ మంత్రివర్యులు, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ జి చిన్నారెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తూ రాబోయే ఎన్నికల్లో నూతన కమిటీ నాయకులు కృషి చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన వెంటనే రూ.500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, సొంత స్థలం ఉన్న కుటుంబాలకు రూ.5 లక్షలు, గృహ నిర్మాణం కోసం ఇంట్లో ఇద్దరు వృద్దులకు పింఛన్ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటసాగర్, నరేందర్, బిచ్చాన్న, మద్దిగిరి రాముడు,నరసింహనాయుడు,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు సూగూరు శివ, ఎన్ఎస్‌యూఐ వనపర్తి అధ్యక్షుడు రోహిత్, నరసింహ దిలీప్, గోపాల్పేట కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల ప్రవీణ్,పెబ్బేరు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిద్దె శ్రీకాంత్ పాల్గొన్నారు.

నియోజకవర్గంలో డిపాజిట్ దక్కదు

- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగరాజుగౌడ్



ఆత్మకూరు : మక్తల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి డిపాజిట్ రాదని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కే. నాగరాజు గౌడ్ అన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ఈ మక్తల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి డిపాజిట్ రాదని తెలిపారు. గురువారం రోజు ఆత్మకూరు పట్టణంలో బహిరంగ సభలో బీజేపీ నాయకులు చేసిన వ్యాఖ్యాలను ఖండించారు. రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఎన్నోసార్లు డిపాజిట్లు కోల్పోయాడని పేర్కొన్నారు .ఈయన ప్రసంగం మతద్వేశాలను రెచ్చగొట్టడం, రాష్ట్రంలో అలజడి లేపడం పార్టీ సిద్ధాంతాలను పక్కన పెట్టి, మాట్లాడుతున్నారని అన్నారు. మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు లేరని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. నియోజకవర్గంలో గతంలో 9సార్లు కాంగ్రెస్ పార్టీ గెలిచిందని గుర్తు చేశారు .అలాంటిది కాంగ్రెస్‌లో నాయకుడు లేడని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. జితేందర్ రెడ్డి గతంలో టీఆర్ఎస్ పార్టీలో ఉన్నారని అయితే ఆయనకు ఎందుకు సిటీ ఇవ్వలేదో తెలుసని అన్నారు. జితేందర్ రెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీలకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆయుబ్ ఖాన్, మొగిలి గంగాధర్ గౌడ్, నియోజకవర్గ యువజన సంఘం నాయకులు తులసిరాజ్ ,పట్టణ కార్యదర్శి వడ్డెమన్యం,నాయకులు రహమతుల్లా, గంగా, మహేందర్ రెడ్డి, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విత్తన శుద్ధితో ప్రయోజనాలు

– సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ దాదాసాహెబ్ ఖోగరే

వనపర్తి : మొలకెత్తే విత్తనాలు, మొలకలను నేల, విత్తనం ద్వారా వ్యాపించే వ్యాధికారక/కీటకాల నుంచి విత్తన శుద్ధితో రైతుకు ప్రయోజనాలు ఎన్నో ఉంటాయని సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ దాదాసాహెబ్ ఖోగరే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విత్తన శుద్ధిపై సీనియర్ సైంటిస్ట్ రైతులకు పలు సూచనలు చేశారు.

సీడ్ డ్రెస్సింగ్ : ఇది విత్తనానికి అత్యంత సాధారణ పద్ధతి. చికిత్స, విత్తనం పొడి సూత్రీకరణతో లేదా స్లర్రి లేదా ద్రవ సూత్రీకరణతో తడిగా శుద్ధి చేయబడుతుందని తెలిపారు.వ్యవసాయం , పరిశ్రమలు రెండింటిలోనూ డ్రెస్సింగ్ వర్తించవచ్చు. తక్కువ ఖర్చుతో కూడిన మట్టి కుండలను విత్తనానికి పురుగు మందులు కలపడానికి ఉపయోగించవచ్చు లేదా విత్తనాన్ని పాలిథిన్ షీట్‌పై విస్తరించి, అవసరమైన పరిమాణంలో రసాయనాన్ని విత్తన గడ్డపై చల్లి, రైతులు యాంత్రికంగా కలపవచ్చునని పేర్కొన్నారు.

విత్తన పూత : విత్తనానికి కట్టుబడి ఉండటానికి ఒక ప్రత్యేక బైండర్ సూత్రీకరణతో ఉపయోగించబడుతుంది. పూతకు పరిశ్రమ ద్వారా అధునాతన చికిత్స సాంకేతికత అవసరం.

విత్తన పెల్లెటింగ్: అత్యంత అధునాతనమైన విత్తన శుద్ధి సాంకేతికత, దీని ఫలితంగా విత్తనం యొక్క భౌతిక ఆకృతిని మార్చడం ద్వారా రుచి, నిర్వహణను మెరుగుపరుస్తుంది. పెల్లెటింగ్‌కు ప్రత్యేకమైన అప్లికేషన్ మెషినరీ మరియు టెక్నిక్‌లు అవసరం మరియు ఇది అత్యంత ఖరీదైన అప్లికేషన్‌అందువల్ల ఖరీఫ్‌లో రైతులందరూ విత్తే ముందు విత్తనశుద్ధి చేయాలి. విత్తన శుద్ధి తర్వాత దిగుబడి పెరుగుతుంది.

ఆశా వర్కర్లకు ఎగ్జామ్స్ డ్యూటీలు తొలగించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



నవతెలంగాణ - వనపర్తి

ఆశా వర్కర్లకు అదనంగా పనులు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రతి ఎగ్జామ్స్ సెంటర్ దగ్గర వేస్తున్న అదనపు డ్యూటీ లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బుచ్చమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ వనపర్తి మండల కమిటీ సమావేశం లక్ష్మీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని ,ఫిక్స్ వేతనం ప్రారంభించాలని కోరారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రెండు ట్రైనింగ్ ల సందర్భంగా ఇవ్వాల్సిన డబ్బులు ఇప్పటికీ ఇవ్వలేదని, వాటిని వెంటనే ఇవ్వాలని, 2021 డిసెంబర్ నుంచి జూలై వరకు కరోనాకాలంలో ఇవ్వాల్సిన ఇన్సెంటివ్ బకాయిలు వెంటనే చెల్లించాలని అన్నారు. అదనపు పనులు చేయించరాదని, పారితోషకాలు లేకపోయినా పనులు చేయించడం సరికాదని, అధికారులు బలవంతంగా ఎగ్జామ్ డ్యూటీలు చేయించడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్ ఫోర్త్ ఎగ్జామ్స్ సందర్భంగా వేసిన డ్యూటీలను వెంటనే రద్దు చేయా లన్నారు. కంటి వెలుగు బిల్లులు ఒక్క రూపాయి ఇవ్వలేదని, ఇలాంటి పారితో షకం లేని పనులు చేయించరాదని మండిపడ్డారు. టీబి స్పూటం డబ్బాలు ఆశాల తో తెప్పించరాదని అవి తెప్పించి ఆశలతో తెర్పించడం అంటే ఆశా వర్కర్లు టీబి రోగానికి గురి అయ్యేదానికి ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఇలాంటి పనులు చేయించరాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరి ం చారు. ప్రతి నెల ఒకటి రెండు తేదీలలో పారితోషికాలు గతంలో వచ్చేవని, ఇ ప్పుడు ఆలస్యం అవుతుందని, వెంటనే చెల్లించాలని కోరారు. జిల్లా ఆస్పత్రిలో రెస్ట్ రూమ్ ఆశ వర్కర్లకు లేవని, కాబట్టి రెస్ట్ రూము ఇవ్వాలన్నారు. ఆశలకు కనీస మర్యాద ఇవ్వడం లేదని, ఆశలను అవమానపరచడం సరైనది కాదని ఈ పద్ధ తుల్లో అవమానపరుస్తూ ఇబ్బంది పెడితే దాని పైన కూడా ఉద్యమం నిర్మించాల్సి వస్తుందని హెచ్చరించారు. అధికారుల వేధింపులు ఆపాలన్నారు. ఈ సమావేశంలో వనపర్తి అర్బన్ హెల్త్ సెంటర్ 1, 2, పీపీ యూనిట్, కడుకుంట్ల పీహెచ్‌సీ , ఆశా యూనియన్ నాయకులు, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు బాలకిష్టమ్మ, వసంత, పార్వతమ్మ, ఆశాలత, రాధా ,చంద్రకళ, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలకు అనుమతుల్లో జాప్యం చేయొద్దు

- అదనపు కలెక్టర్ డీ వేణుగోపాల్



వనపర్తి : జిల్లాలో ఔత్సాహికులైన నూతన పారిశ్రామిక వేత్తలకు ఆయా శాఖల ద్వారా అనుమతులు ఇవ్వడంలో జాప్యం చేయరాదని అదనపు కలెక్టర్ డీ. వేణుగోపాల్ సూచించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జీ.ఎం ఇండస్ట్రీస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీ.ఎస్. ఐ పాస్ సమావేశానికి అదనపు కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం నూతన పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సహిస్తూ వారికి అవసరమైన మౌలిక సదుపా యాలు ఇతర అనుమతులు మంజూరు చేయడం కొరకు టీ.ఎస్. ఐ పాస్ ద్వారా అనుమతులు మం జూరు చేయడం జరుగుతుందన్నారు. ఆయా శాఖ లకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయ డం లో జాప్యం చేయవద్దని, జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఈ రోజు టిప్రైడ్ ద్వారా 33 యూనిట్లకు సబ్సిడీని మంజూరు చేశారు.ఇందులో ఎస్సీస్పెషల్ ప్లాన్ కింద 6 యూనిట్లు, ట్రైబల్ సబ్ ప్లాన్ కింద 26 యూనిట్లు, ఫిజికల్ హ్యాండీక్యాప్ కింద ఒకటి వెరసి 33 యూని ట్లకు సబ్సిడీ మంజూరుచేశారు. జీ.ఎం ఇండస్ట్రీస్ యాదగిరి, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ మల్లి కార్జున్, డిక్కీ మెంబర్ సోమశేఖర్, అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎంపిక

కొత్తకోట : మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు జీ. మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారంగా కొత్తకోట మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్లను ఎంపిక చేయనున్నట్లు ఎన్ ఎస్ యూ ఐ ముస్తఫా, బొందల ప్రశాంత్ తెలిపారు. కొత్తకోట మండలం ముమ్మాల్ల పల్లి విలేజ్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా సుఖేందర్,చర్లపల్లి గ్రామం సర్పంచ్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యం లో విలేజ్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా రవీందర్, కనిమెట్ట గ్రామం మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గుంత రమణ ఆధ్వర్యంలో విలేజ్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పరమేష్ ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా యువతను మేల్కొలిపే దిశగా జూలై 2తారీఖున జరిగే రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీ సం బంధించి జూనియర్ వివేకానంద కాలేజ్, జూనియర్ ప్రతిభ కాలేజ్ లో సమా చారాన్ని వివరిస్తూ సభ్యత్వాలను నమోదు చెయ్యడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో సాయిలు గౌడ్,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గుంత రమణ, శ్రీకాంత్,ప్రతాప్ రెడ్డి,రాఘువ రెడ్డి,నవీన్ పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

ఆత్మకూరు : అమరచింత మండలంలోని సింగంపేట గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి రూ. ఐదు లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయ లక్ష్మి రాములు గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమేష్ ,జెడ్పీటీసీ సరోజ వెంకటయ్య, ఎంపీటీసీ గాల్ రెడ్డి, బీఆర్ ఎస్ నాయకులు వెంకట నరసింహారావు, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలివ్వాలి

నవ తెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,751 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ వారు కార్మికులకు వెంటనే పిఆర్సి అమలు చేయాలని కనీస వేతన 26,000 అమలు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం రామకృష్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దాదాపు తొమ్మిది మాసాల క్రితం తెలంగాణ రాష్ట్రంలో అని రంగాల కార్మికులకు పిఆర్సి వర్తింపజేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామ పంచాయతీ కార్మికులకు మాత్రం పిఆర్సి అమలు చేయకపోవడం కార్మికుల యొక్క కష్టాన్ని కాలరాయడమేనన్నారు. అందులో భాగంగా కేవలం 1000 రూపాయల వేతనం పెంచి చేతులు దులుపుకోవడం కాదని 30% పిఆర్సి అమలు చేసి కనీస వేతన 26,000 చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ ,బాలస్వామి, సుల్తాన్, రాము, కాసిం తిరుపతయ్య, వెంకటస్వామి, బాలస్వామి ,కృష్ణయ్య, జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, ఎల్లయ్య, కురుమయ్య , కృష్ణయ్య వెంకటయ్య ,అలివేలమ్మ, దేవేంద్రమ్మ ,వెంకటమ్మ రామేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



రాజకీయ వర్గాల్లో వర్గ పోరు మంచిది కాదు.

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి హరీశ్వర్ రెడ్డి



నవతెలంగాణ- బిజినేపల్లి

రాజకీయ వర్గాల్లో, వర్గ పోరు మంచిది కాదని అధిష్టానం ఆదేశాలను అనుసరిస్తూ కలిసికట్టుగా పనిచేస్తే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడం ఖాయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గంగారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్లపల్లి హరీశ్వర్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి కాంగ్రెస్ నాయకులు నాగం జనార్దన్ రెడ్డి వ్యక్తిగత విషయాలను పక్కకు పెట్టి అధిష్టానం సూచించిన అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తే గెలవడం ఖాయమని అన్నారు. గతంలోనే గ్రామ కమిటీల అధ్యక్షులను, ఉపాధ్యక్షులు ఎన్నుకున్నారు.దానికి కాంగ్రెస్ కార్యకర్తలు ఆమోదం తెలపడం జరిగిందనిన్నారు నేడు మళ్లీ నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని, నేను చెప్పిన వాళ్ళకి అధ్యక్షులు ఉపాధ్యక్షులు పదవులు ఇవ్వాలని చెప్పడం నాగం వంకర బుద్ధి చూపినేడు కలిసికట్టుగా ఉన్న కాంగ్రెస్ కార్యకర్తల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం సరైన పద్ధతి కాదని తమలాంటి చిన్న నాయకుల చేత చెప్పించుకునే పరిస్థితి నాగం జనార్దన్ రెడ్డికి రాకూడదని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లోకి వస్తున్న తరుణంలో ఇలాంటి వర్గ పోరు వ్యాఖ్యలు చేయడం ఆయన హుందా తనం కాదని అన్నారు.ఇప్పటికైనా నాగం జనార్దన్ రెడ్డి కార్యకర్తలు సమన్వయం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని హరీశ్వర్ రెడ్డి అన్నారు. పార్టీ అధిష్టానం ఎవరిని బరిలో ఉంచితే వారి గెలుపుకు సాయ శక్తుల కృషి చేస్తామని అన్నారు.

సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఘన స్వాగతం..

కల్వకుర్తి : ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఇటీవల కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఘనస్వాగతం పలికారు. కార్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం శుక్రవారం తొలిసారిగాఎ కల్వకుర్తి నియోజకవర్గానికి వస్తున్న నేపథ్యంలో ఆయనకు నియోజవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ ముఖద్వారం కడ్తాల్ మండల కేంద్రంలో వేలాది మంది కార్యకర్తలు ఆయనకు పూలు చల్లి స్వాగతం పలికారు. భారీ కాన్వాయ్ తో బయలుదేరిన సుంకి రెడ్డికి ఆమనగల్లు, వెల్దండ కల్వకుర్తి తదితర మండలాలలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం కలిచారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ర్యాలీకి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఎవ్వరు వెళ్ళద్దని మాజీ ఎమ్మెల్యే వంశీ చంద్ రెడ్డి వర్గీయులు కార్యకర్తలకు సందేశాలు పంపినప్పటికీ వాటిని వారు లెక్క చేయలేదు. నియోజవర్గంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపించింది.

తాండూర్ కంది 3 రకం పై ప్రదర్శన

బిజినేపల్లి : మండలంలో కృషి విజ్ఞాన కేంద్రం పాలెం ఆధ్వర్యంలో కంది పంటలో నూతన రకం తాండూర్ కంది-3 అనే రకంపై రైతులకు అవగాహన కల్పించారు.ఈనూతన కందిరగం తాండూర్ పరిశోధన స్థానంలో గత సంవత్సరంలో విడుదల కావడం జరిగింది. ఈ రకం ఎండు తెగులు మరియు గుడ్డు తెగులును తట్టుకుంటుంది. పంటకాలం 170 రోజులు ఉంటుందన్నారు. ఈ రకాన్ని ఈ సంవత్సరం మన నాగర్ కర్నూల్ జిల్లా లోని రైతులకు పరిచయం చేస్తూ రైతుల కులాలలో ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.కార్యక్రమంలో డాక్టర్ టిప్రభాకర్ రెడ్డి కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ పాల్గొని కంది సాగులో పాటించవలసిన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించడం జరిగింది అలాగే కీటక శాస్త్రవేత్త డాక్టర్ శైల మాట్లాడుతూ పంటలో వచ్చే పురుగులు తెగులు యాజమాన్య గురించి వివరించడం జరిగింది కార్యక్రమంలో డాక్టర్ శంకర్ ఉద్యాన శాస్త్రవేత్త మరియు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ ఖోఖో దినోత్సవం



కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా సూపరింటెండెంట్ సమావేశ మంది రంలో శుక్రవారం అంత ర్జాతీయ ఖో ఖో దినోత్సవం పురస్కరించుకొని వ్యాయామ విద్య ఉపాధ్యా యులను, క్రీడా కారులను జిల్లా ఎస్పీ మనోహర్ సన్మానించారు. 30న ఖోఖో అంతర్జాతీయ దినోత్సవాని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లలో ఖో ఖో ఆటలో జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు మరియు వ్యామ ఉపాధ్యాయులకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ వారి అనుబంధంగా నాగర్ కర్నూల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మన జిల్లాలో జాతీయస్థాయిగాక అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించాలన్నారు. క్రీడాకారులకు వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు సూచిం చారు. ప్రతిరోజు క్రీడలు ఆడటం వల్ల శారీరక ధృఢత్వం తో పాటు మానసిక రుగ్మతులను దూరం చేసుకోవచ్చని క్రీడల వల్ల మానసిక ఉల్లాసం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణి బల్మూర్. నీలాబాయి పీఈటి అచ్చంపేట. యాదయ్య పెద్దపల్లి. కృష్ణ తుడుకుర్తి. సందీప్ కల్వకుర్తి.సికిందర్. సయ్యద్. లలిత వెల్దండ, పర్వతమ్మ తురుకల పల్లి ,సీనియర్ క్రీడాకారులు ప్రకాష్ పీఈటి పురంచంద్ పీఈటీ. మోహన్ లాల్ పీఈటి. కురుమయ్య. రవికుమార్ పి ఈ టి. రాఘవులు గౌడ్ పిఈటిలు, నాగర్ కర్నూలు జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఇంచార్జ్ నిరంజన్. యాదవ్, సామ రమేష్ తెలిపారు.

పేద ప్రజల కోసమే ఉచిత వైద్య శిబిరం.

వంగూరు : నవీన మల్టీ స్పెషాలిటీ హస్తినాపురం హైదరాబాద్ కంకణాల నర్సిరెడ్డి సహకారంతో స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించి కేజీబీవీ విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం వంగూరు మండల కేంద్రంలో హాస్పిటల్ డైరెక్టర్లు పరమేష్ కృష్ణ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీపీ షుగర్ నరాల బలహీనత కళ్ళు తిరగడం మొదలగు వాటికి టెస్టులు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారుగా 550 మందికి టెస్టులు నిర్వహించడం జరిగిందని డాక్టర్లు నితిన్ అశ్విన్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాయి చందు ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించి ఆయన పాడిన పాటలు గుర్తుచేసి సాయి చందు లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పేదలకు చాలా ఉపయోగపడ్డాయని అన్నారు . తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజలలో రైతులు పింఛందారులు చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఇకముందు అచ్చంపేట నియోజకవర్గంలోని వంగూరు మండలానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేసి షష్యశ్యామలంగా ఉంచుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీమమ్మ సర్పంచ్ అక్కి లావణ్య టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి గణేష్ రావు సురేందర్ రెడ్డి హమీద్ నరేంద్ర రావు ఆనంద్ రెడ్డి లాలు యాదవ్ ఎల్లా గౌడ్ నరసింహారెడ్డి రాజా రంగారావు, శ్రీపతిరావు గురువయ్య గౌడ్ ,నరేందర్ టిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటిస్తే సీజనల్ వ్యాధుల కు దూరం

కొల్లాపూర్ : జాగ్రత్తలు పాటిస్తే సీజనల్ వ్యాధుల కు దూరమౌతాయని సివిల్ హాస్పిటల్ సర్జన్ డాక్టర్ కె శిరీష అన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ వర్షాలు భారీగా కురిసినప్పుడు. మురికి నీరు చేరి. దోమలు ప్రబలుతాయి. వాతావరణ మార్పులతో వాతావరణం ఉన్నట్టుండి మారడంతో సీజనల్ వ్యాధులు కూడా వేగంగా వ్యాపించే అవకాశాలు ఉన్నాయన్నారు. టైఫాయిడ్ లేదా కలుషిత ఆహారం వల్ల వికారం, వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి వచ్చే అవకాశం ఉంది. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా.. వెంటనే డాక్టర్లను సంప్రదించాలి డాక్టర్ల సలహాలు ఇచ్చారు. కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు అందుబాటులో ఉండడం జరుగుతుంది సీజనల్ వ్యాధులకు సౌకర్యాలు ఉన్నాయి.

పేదలందరికీ పట్టాలు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వి పర్వతాలు.



నవతెలంగాణ - పెంట్లవెల్లి

మండల కేంద్రంలోని గుడిసెలు వేసుకున్న పేద ప్రజలందరికీ పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం)_ జిల్లా కార్యదర్శి వీ పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గుడిసెలు వేసుకున్న పేదలందరితో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ పెంట్లవెల్లి గ్రామంలో 22, 27 సర్వే నెంబర్లలో 14 ఎకరాల 36 గంటల భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల స్థలాల కోసం కొనుగోలు చేసి నేటికీ పంచకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు నిర్మించి ఇస్తామని ఆర్భాటంగా ప్రచారం చేసింది తప్ప ఆచరణలో అమలు చేయడం లేదు. పేదలు వేసుకున్న గుడిసెల లబ్ధిదారులకు పట్టాలిచ్చి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పేదలకు ఇంటి జాగా ఇచ్చేవరకు పేదలందరూ అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి నరసింహ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి శివ వర్మ, కెపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ హనుమంతు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ అశోక్,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్, నాయకులు కేవీపీఎస్ జిల్లా నాయకులు మధు, రవి, మహేష్, రాఘవేంద్ర, పాల్గొన్నారు.

పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరాడుతాం

.నవతెలంగాణ -వంగూరు

పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాడుతాం , పేదల సొమ్ము పేదలకు ఇవ్వడానికి అధికారులు పాలకులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు ,కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చింతపల్లి గ్రామం నుండి 9 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ వంగూరు మండల కేంద్రానికి చేరుకొని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని ఉప తహసీల్దార్ వెంకటరమణ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతపల్లి గ్రామంలో ఉన్న 11 ఎకరాల 20 కుంటల పొలాన్ని పేదలకు పంచేవరకు పోరాటాలకు సిద్ధం కావాలని వారు సూచించారు. ఇప్పటికే 64 మండలాలలో సర్వేలు నిర్వహించి పేదలకు అన్యాయం జరిగే కూడదని పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు .



అదే విధంగా దళితులకు మూడెకరాల భూమి కేజీటు పీజీ ఇంటికో ఉద్యోగం యువతకు ఉద్యోగ భృతి అమలు చేయటంలో విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.వంగూరు మండలంలో వంగూరు కిష్టం పల్లి తండా దిండి చింతపల్లి కోనాపూర్ వెంకటాపూర్ ఉల్పర గ్రామాలలో ప్రభుత్వం సంవత్సరాల తరబడి ఇళ్లస్థలాలకు స్థలాన్ని సేకరించి పేదలకు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఈ స్థలాలలో ప్రభుత్వ అవసరాల కోసం వాడుకుంటున్నారని నష్టం జరుగుతుందని తెలిపారు. వెంటనే ఈ గ్రామాలలో పేదలకు ఇండ్ల స్థలాలు చూపించాలని పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి, శివరాములు,కేవీపీఎస్ నాయకులు జగన్ సీఐటీయూ జిల్లా నాయకుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సాహసోపేత నిర్ణయమే పోడు పట్టా భూముల పంపిణీ : ఎమ్మెల్యే

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



ఎన్నో సంవత్సరాల నుంచి దున్నుకుంటున్న భూమియే జీవనాధారం అనుకొని జీవిస్తున్నప్పటికిని చట్టపరమైన హక్కు లేదని అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆదివాసీ, చెంచు గిరిజనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు పోడు పట్టాలు అందజేస్తున్నదని ప్రభుత్వ విప్, అచ్చంపేట శాసన సభ్యులు గువ్వల బాలరాజు అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం అచ్చంపేట లోని సామ్స్ ఫంక్షన్ హాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ శాంతకుమారి, జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ తో కలిసి గిరిజన లబ్దిదారులకు పోడు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 75 సంవత్సరాల నుండి అటవీ ప్రాంతంలో జీవిస్తూ తాము దున్నుతున్న భూమినే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నప్పటికి పంట వేసే ప్రతి సారి అటవీ శాఖ అధికారులతో తగువు పడుతూ తమ భూమి పై తమకు హక్కులు లేవా అని బాధపడుతున్న నిరుపేద రైతులకు తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి సాహసోపేత నిర్ణయం తీసుకొని అర్హులైన వారందరికీ రాష్ట్ర వ్యాప్తంగా పోడు పట్టాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. నేడు నాగర్ కర్నూల్ జిల్లాలో 1200 మందికి మూడు వేల ఎకరాల భూమికి అటవీ హక్కు పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. నిన్ననే రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సాయి చంద్ హఠాన్మరణంతో బాధ ఒక వైపు, ఈ రోజు తన ఎంతో కాలంగా పోడు పట్టాల కొరకు ఎదురు చూస్తున్న గిరిజనులకు ఇదే రోజు తన పుట్టిన రోజు సందర్భంగా గిరిజనులకు పోడు పట్టాలు అందజేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. పట్టాలు అనంతరం గిరిజనులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ శాంతకుమారి, జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ , జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పోకల మనోహర్ ,అటవీశాఖ ఎఫ్‌డి.ఒవిశాల్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి, ఆర్డీవో పాండు నాయక్, తహశీల్దార్లు,ఎంపీడీఓ లు, జడ్పీటీసీ లు, ఎంపిపి లు, సర్పంచులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రోడ్ షోకు అపూర్వ స్పందన

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి /కల్వకుర్తి టౌన్

మొన్నటి వరకు ఐక్యత ఫౌండేషన్ ద్వారా విస్తృత కార్యక్రమాలు చేసిన రాఘవేందర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకున్న తర్వాత కడతాల ఆమనగల్ వెల్దండ కల్వకుర్తి పట్టణాలలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి లక్ష మందికి పైగా హాజరైనట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ జెండాలు చేత బోని నినాదాలు చేస్తుంటే పురవీధులు ప్రతిధ్వనించాయి. పుర వీధుల గుండ్ల వాహనాలు పాదాచారుల ర్యాలీ చూస్తే విజయం వరించినట్టుగా కనిపించింది. కాంగ్రెస్ జెండాలు చేతపోని టిఆర్ఎస్ నియంత్ర పాలన అంతం ముందు ఉంచాలని వారు చేసిన నినాదాలు మిందంటాయి. అడుగడుగునా తపాకాయలు కాల్చి జయ జయ నినాదాలు పలికారు. డీజే పాటలు మహిళల నృత్యాలు పట్టణ ప్రజలను ఆకట్టుకున్నాయి. తొమ్మిది సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంత పెద్ద ర్యాలీ చూడలేదని పట్టణ ప్రజలు మాట్లాడుకోవడం కనిపించింది. అధికార పార్టీ వ్యతిరేకత స్థానిక ఎమ్మెల్యే తీరు పట్ల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో అసహనం కనిపించింది. ఇప్పటివరకు స్థానికంగా ఉండి కాంగ్రెస్ పార్టీ నాయకులను గాని కార్యకర్తలను గాని ఏ మాత్రం పట్టించుకోలేదు. ర్యాలీలో అధికార టిఆర్ఎస్ వైఫల్యాలు నిరుద్యోగుల ఆందోళన సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలు అమలు చేయడం లేదనే విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అనేక అంశాల పట్ల



సుదీర్ఘంగా మాట్లాడారు. గతంలో వేలు బడిలో ఉన్న నాయకులు ఈ ప్రాంతాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటికీ సాగునీరు తాగునీరు సైతం అందలేని దయనీయ పరిస్థితి పట్టణంలో నెలకొందన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తామని 2018 లో ఇచ్చిన హామీ నేటికి అమలు కాలేదు అన్నారు. దళితులకు మూడెకరాల సాగుభూమి ఎండ మావిగ మారిందన్నారు. . భారీ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ డైరెక్టర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రూప్ - 4 పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం : కలెక్టర్

నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లాలో జూలై, 1న నిర్విహించే గ్రూప్ - 4 పరీక్షల నిర్వ హణకు సర్వం సిద్ధం చేసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఉదయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గ్రూప్ -4 నిర్వహణ తీసుకోవాల్సిన జాగ్రత్తల పై జూమ్ మీటింగ్ నిర్వహిం చగా జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ నాగర్ కర్నూల్ జిల్లాలో గ్రూప్ 4 పరీక్షలు 16632 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని సదుపాయాలతో కూడిన 50 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్ష ను పకడ్బందీగా నిర్వహించేందుకు అనుభవజ్ఞులైన చీఫ్ సుపరిండెంట్ లు, లైజన్ ఆఫీసర్లు, రూట్ అధికారులను నియమించుకోవడం జరిగిందన్నారు.గ్రూప్ 4 పరీక్షకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే హెల్ప్ లైన్ నెంబర్ 08546-230201 కు ఫోన్ చేయాలని తెలిపారు.



వనపర్తి : వనపర్తి జిల్లా పరిధిలో నిర్వహించే గ్రూప్ ఫోర్ పరీక్ష కేంద్రాలను జిల్లా అదనపల్లె వేణుగోపాల్ అన్నా ఈడ చావుల శుక్రవారం పరిశీలించారు. శనివారం నిర్వహించే గ్రూప్ 4 పరీక్షల నిర్వహణలో భాగంగా పరీక్ష కేంద్రాలలో అన్ని ఏర్పాట్లను, మౌలిక వసతులను కల్పించాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 46 కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు.జిల్లావ్యాప్తంగా మొత్తం 13648 అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. వనపర్తి పట్టణం లోని బాలికల ఉన్నత పాఠశాల, శ్రీచైతన్య పాఠశాలను సందర్శించి పరిశీలించారు.

తెలకపల్లి :టీఎస్పీఎస్సీ ద్వారా శనివారం నిర్వహించే గ్రూప్ 4 పరీక్షకు మండల కేంద్రంలోని అన్ని పరీక్ష సెంటర్లలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్ష నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. పరీక్ష సెంటర్లను తాసిల్దార్ కృష్ణయ్య పరిశీలించారు. మండలంలో మొత్తం నాలుగు సెంటర్లను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. సి ఎల్ ఆర్ విద్యాసంస్థ లో600 మంది, కేకే రెడ్డి పాఠశాలలో344 మంది, సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో576 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో240 మందికి పరీక్ష రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సిఎల్ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ వి రాజ మహేందర్ రెడ్డి ,ఎం ప్రకాష్ రెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సందీప్ కుమార్ ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : శనివారం జరిగే పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ ఎస్. మోతిలాల్ అధికారులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలోని గ్రూప్4 పరీక్షా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం గ్రూప్ 4 పరీక్ష ల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం రోజు జరిగే గ్రూప్ 4 పరీక్షలలో ఏలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని, అధికారులు అప్రమత్తంగా ఉండి పరీక్షలు సజావుగా జరిగేటట్లు చూడాలని అధికారులకు ఆయన సూచి ంచారు. ఆయన వెంట తహసిల్దార్ శ్రీనివాసులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యా యులు మదిలేటి తదితరులు ఉన్నారు.





సబ్ జైల్ ఆకస్మిక తనఖీ



కందనూలు : నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని సబ్ జైల్‌లోని పరిసరాలను సెక్యూరిటీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సీనియర్ సివిల్ జడ్జ్ జి సబిత శుక్రవారం ఆకస్మి తనిఖీ చేశారు. ఖైదీలతో మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు వారు భోజనాలు మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రావు అడ్వకేట్ శ్రీరామ్ అజయ్ జైల్ సూపర్నెంట్ నాగరాజు కోర్టు సిబ్బంది కేశవరెడ్డి దేవిక పుష్పలత పాల్గొన్నారు.

అజిలాపూర్‌ని ఇర్విన్ మండలంలో కలపాలని ఎమ్మెల్యేకు వినతి..



వెల్దండ : వెల్దండ మండలం ఉమ్మడి అజిలాపూర్ గ్రామ పంచాయతీ గ్రామాన్ని నూతనంగా ఏర్పడిన ఇర్విన్ మండలంలో కల పాలని గ్రామ సర్పంచ్ కాలే లక్ష్మమ్మ ఆధ్వర్యంలో గ్రామస్తులు శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కు వినతిపత్రం అందజేశారు. పరిపాలన సౌలభ్యం కోసం అజిలాపూర్ గ్రామాన్ని , పరిధిలోని అంతి రెడ్డిపల్లి, దారం దండాల్ లాల్ తండా గ్రామాలను ఇర్విన్ మండలంలో కలపాలని ఎమ్మెల్యేలు గ్రామసులు కోరారు. సానుకూలంగా స్పందిచిన ఎమ్మెల్యే ప్రజాభీష్టం మేరకు అజిలాపూర్ గ్రామాన్ని ఇర్విన్ మండలంలో కలిపేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. నాయకులు వెంకటేష్ , కరుణాకర్ , అంజయ్య పాల్గొన్నారు.

నిరుపయోగంగా వాటర్ ట్యాంక్ లు

నవతెలంగాణ- వంగూరు



మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో నిరుపయోగ కరంగా 3 మినీవాటర్ ట్యాంక్‌లు ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు. రాజుల సొమ్ము రాళ్లపాలు అను చందంగా మూడు ట్యాం కులకు గాను 4 లక్షల50 వేల ఖర్చుతో నిర్మించి వాటిని ఉపయోగించకుండా నిరుప యోకరంగా ఎందుకు ఉంచాలని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. మరియు వెంకటాపురం గ్రామపంచాయతీ ఆమ్లెట్ మార్చినోని పల్లి గ్రామంలో మినీ ట్యాంక్ చుట్టూ అపరిశుభ్రంగా మహిళలు వెళ్లి నీరు తెచ్చుకోవడానికి ఇబ్బందికరంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచి దృష్టికి ఎన్నిసార్లు తీసుకపోయినా ఫలితం లేకపోయిందని పలువురు తెలిపారు .నీళ్ల ట్యాంక్ చుట్టూ చెట్లు ట్యాంక్ దగ్గరికి వెళ్లడానికి దారి కూడా సరిగా లేదని ఆ కాలనీవాసులు మొరపెట్టుకున్నారు. ఇప్పటికైనా అధికారులు పాలకులు దృష్టి సాధించి ట్యాంకులను వినియోగంలోకి తీసుకువచ్చి పరిశుభ్రాంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

త్రీ వీలర్ వాహనం నాకు ఇవ్వరా సారు ?

నవ తెలంగాణ - వంగూరు



రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు త్రీ వీలర్ వాహనం ఇవ్వాలని స్కీము పెట్టినప్పటికీ పాలకులు అధికారులు ఆ స్కీమును బేకతారు చేస్తూ అర్హులైన నెల్లోజి బాలస్వామి. సదరన్ క్యాంపు సర్టిఫికెట్ ఉన్నప్పటికీ, సర్టిఫికెట్ కాదు కదా ఒక కాలే పూర్తిగా లేదని అందరికీ తెలిసినా కూడా నాకు త్రీ వీలర్ వాహనం ఎందుకు రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దరఖాస్తు చేసుకొని 9 నెలలు గడిచినా కూడా అర్హులైన నాకు రాకుండా, హరాత లేని వారికి వాహనాలు రావడంలో ఆంతర్యం ఏంటని వారు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాలకులు చొరవ తీసుకొని వెంటనే నాకు త్రీ వీలర్ వాహనం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

గ్రూప్ - 4 పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

- నారాయణపేట, జోగులాంబ గద్వాల ఎస్పీలు

నారాయణపేట/ జోగులాంబ గద్వాల : టీఎస్‌పీఎస్సీ గ్రూప్ - 4 పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధిస్తున్నట్లు నారాయణపేట, గద్వాల ఎస్పీలు ఎన్. వెంకటేశ్వర్లు, కె. సృజనలు వేర్వేరు ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలో మొత్తం 28 సెంటర్లను 8 రూట్లుగా చేసినట్లు తెలిపారు. నారాయణపేటలో 4 రూట్స్‌లో 17 సెంటర్లు ఉన్నాయి, మక్తల్ 2 రూట్లలో 5 సెంటర్స్ ఉన్నాయి. కోస్గిలో 2 రుట్లులో 6 సెంటర్స్ ఉన్నాయి. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది అని పరీక్ష ముగిసే వరకు నిరంతరం రూట్ మొబైల్స్ తో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట జిల్లాలో మొత్తం 28 కేంద్రాల వద్ద సీఆర్పీసీ 144 సెక్షన్ విధించడం జరిగిందని తెలిపారు. జోగుళాంబ గద్వాల్ జిల్లాలో గ్రూప్-4 ప్రిలిమినరీ రాత పరీక్ష జరిగే 49 కేంద్రాల దగ్గర 144సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాలను 13 రూట్లలో ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా 200 మంది ఫోర్స్ తో పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలోని గద్వాల్ టౌన్-20, అయిజ-7, శాంతినగర్-5, అలంపూర్-4, ఎర్రవల్లి-5 పట్టణాలతో పాటు దరూర్-2, ఆలంపూర్ ఎక్స్‌రోడ్-3, ఇటిక్యాల-2, మల్దకల్-1 లలో 49 పరిక్ష కేంద్రాలలో 14 వేల 920 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో శనివారం ఉదయం నుంచి సాయంత్రం 6:00 గం: వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందనీ పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, పరీక్ష సెంటర్స్ వద్ద నుంచి 100 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అభ్యర్థులును ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ పరీక్షా సమయానికి 1:00 గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పేపర్- 1 ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, పేపర్- 2 మధ్యాహ్నం 2: 30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు బయోమెట్రిక్ మాదిరిగా ఫింగర్ ప్రింట్ తీసుకోవడం జరుగుతుంది. అభ్యర్థుల ఫొటో గుర్తింపు కార్డు ఉంటేనే అనుమతి. పరీక్షకు 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రాల గేట్లు మూసి వేయబడుతాయి. ఉదయం పేపర్-1 పరీక్ష రాసేవారు సమయం 9:45, పేపర్-2 పరీక్ష రాసేవారు 2:15 గంటల తర్వాత పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబడదు. హాల్ టికెట్‌లో ఉన్న నిబంధనలు అభ్యర్థులు చదువుకొని వాటిని పాటించాలని సూచించారు. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అభ్యర్థులకు సూచించారు. పరీక్షా కేంద్రంలోకి బ్యాగులు, సెల్ ఫోన్లు, స్మార్ట్ ఫోన్లు, వాచ్లు, క్యాలిక్యులేటర్,ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరు. చెప్పులు మాత్రమే వేసుకొని రావాలి. షూ వేసుకుని పరీక్షా కేంద్రానికి రావొద్దని తెలిపారు. అభ్యర్థులను మెటల్ డిటెక్టర్ ద్వారా పరిశీలించి పరీక్షా కేంద్రంలోకి పంపించనున్నట్లు వివరించారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్, బ్లూ, బ్లాక్ బాల్ పెన్నులు మాత్రమే తీసుకువెళ్లాల్సి ఉంటుందని సూచించారు.

నారాయణపేట సర్కిల్ ఆఫీస్ తనిఖీ



నారాయణపేట టౌన్ : వార్షిక తనిఖీల్లో భాగంగా నారాయణపేట సర్కిల్ కార్యాలయాన్ని డీఎస్పీ కే. సత్యనారాయణ శుక్రవారం తనిఖీ చేశారు. కార్యాలయంలో నిర్వహిస్తున్న పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్లో ఉన్న గ్రేవ్ కేసులు, పోక్సో కేసుల పురోగతి కేసులో దర్యాప్తు, వర్టికల్స్ పనితీరు, కేసుల వివరాలను, ఆన్లైన్ నిర్వహణ వంటి వాటిని పరిశీలించి సర్కిల్ పరిధిలో ఏమైనా పెండింగ్లో ఉన్నాయా లేవా అని కనుక్కొని పలు సూచనలు చేశారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని విలేజ్ పోలీస్ ఆఫీసర్స్‌కు కేటాయించిన గ్రామాలను పర్యటించి ప్రజలతో మమేకమవుతూ సమస్యలు తెలుసుకుని పై అధికారులకు తెలియజేయాలని సూచించారు. ప్రజలు తీసుకొచ్చే ఫిర్యాదులు పెండింగ్లో ఉంచకుండా వెంటనే క్లియర్ చేయాలని, పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారాన్ని ఫిర్యాదుదారులకు వివరించాలని సూచించారు. సర్కిల్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది పోటీ పడి విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ తమ రోల్ క్లారిటీ తప్పకుండా కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలో దొంగతనాల నిర్మూలనకు పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేసి, అనుమానిత వ్యక్తులను తనిఖీ చేయాలని సూచించారు. పెండింగ్లో ఉన్న ఈ-చాలన్స్ కట్టించాలని, ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రజలకు విస్తృతంగా సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ రవిబాబు, ఎస్సైలు సురేష్, శ్రీనివాస రావు, వసంత, పోలిసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముకాంబిక అమ్మవారికి ప్రత్యేక పూజలు

నారాయణపేట టౌన్ : కర్ణాటక రాష్ట్రం ఉడిపి జిల్లాలోని కొల్లూరు లో ముకాంబిక అమ్మవారిని శుక్రవారం నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శనం చేసుకున్నారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.నియోజకవర్గం ప్రజలు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని మూకాంబిక అమ్మవారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు సతీమణి స్వాతి రెడ్డి, కుమారుడు పూజలో పాల్గొన్నారు.

కుల వివక్షతను నిర్మూలించాలి



ఊట్కూర్ : గ్రామాల్లో అసమానతలు, అంటరానితనం, కుల వివక్షతను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉందని పోలీస్ , రెవెన్యూ శాఖ అధికారులు అన్నారు. శుక్రవారం మండలంలోని కొల్లూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, పోలీసులు మాట్లాడుతూ కొన్నేళ్ల కిందట కుల వివక్షత ఉండేదని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాల్లో ఉన్న అసమానతలు, అంటరానితనం, కులవివక్షతను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు గ్రామాల్లో పోలీస్, రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని కులాలకు చెందిన వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం 1989 ఈ చట్టం విశిష్టత , వినియోగించే విదానంపై (పీ ఓ ఏ , చట్టం) పీసీఆర్, (పౌర హ క్కుల రక్షణ చట్టం) చట్టాలను అమలు చేయు విధానంపై అవగాహన కల్పించారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు. కులంపేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కుల, మతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండాలని అధికారులు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు,వీఆర్ఏలు భీమ్‌రావు, జ్యోతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రూప్-4 అభ్యర్థులకు భోజన సౌకర్యం

నారాయణపేటటౌన్ : లైన్స్ క్లబ్ఆఫ్ నారాయణపేట వారి ఆధ్వర్యంలో శనివారం గ్రూప్-4 పరీక్షలు రాయడానికి జిల్లాకేంద్రానికి వచ్చి న అభ్యర్థులకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ప్రక్కన ఎస్ఆర్ గార్డెన్‌లో ఉచితంగా భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు లయన్ జనార్ధన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష రాయడానికి వచ్చిన అభ్యర్థులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చేయూత



జోగులాంబ గద్వాల : గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల బస్సు పాస్ కోసం ఆర్టీసీకి రూ.2,50,000 రూ చెల్లించిన ఎమ్మెల్యే శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సహృదయంతో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గద్వాల నియోజకవర్గంలో వివిధ గ్రామీణ ప్రాంతాల నుంచి గద్వాల చదువుకోవడానికి వస్తున్న , విద్యార్థులకు, వికలాంగులకు సంబంధించిన బస్సు పాస్‌లను ప్రభుత్వం ఉచితంగా జారీ చేస్తున్న విషయం తెలిసింది. ఈ బస్సు పాస్‌లను జారీ చేసినందుకు ఆర్టీసీ ప్రతి విద్యార్థికి రూ. 50లు సర్వీస్ ఛార్జింగ్ రూపంలో వసులు చేస్తోంది. వాటిని కూడా కట్టలేని పరిస్థితిలో ఉన్న విద్యార్థులు నిరుపేద, మధ్యతరగతి సంబం ధించిన కుటుంబానికి పెనుబారంగా మారుతుండటంతో ఈ మొత్తంను విద్యార్థుల తరపున ఆర్టీ సీకి ఎమ్మెల్యే తనసొంతగా ఆర్టీసీ డిపో మేనేజరకి రూ.2,50,000 చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ రాజశేఖర్, పీఏసీఎస్ చైర్మెన్ తిమ్మారెడ్డి, గద్వాల టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి, డిపో మేనేజర్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అరికట్టేందుకు చర్యలు : కలెక్టర్



జోగులాంబ గద్వాల : జిల్లాలో బాల్య వివాహాలు జరుగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, అదేవిదంగా ఆపరేషన్ ముష్కాన్ ద్వారా బడి మానేసి పని చేస్తున్న పిల్లలను గుర్తించి సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ డీ ఓ సీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆపరేషన్ ముస్కాన్ 9 ప్రోగ్రాం కన్వర్జెన్సి సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్ర మం జూలై 1 నుంచి 31 వరకు పకడ్బందీ నిర్వహించాలని, పోలీసు శాఖ, కార్మిక శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ, ఆరోగ్య శాఖ సమన్వయం తో పనిలో ఉన్నా పిల్లలను గుర్తుంచి యజమానులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. గుర్తించిన చైల్డ్ లేబర్‌ను తిరిగి పాఠశాలలో చేర్పించాలని పేర్కొన్నారు. బాలకార్మికులు, పిల్లలు భిక్షాటన, చేస్తున్న పిల్లలు ,వెట్టి చాకిరీ నుంచి విముక్తి కలిగించి, పిల్లలను పనిలో పెట్టుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడ కూడా 18 సంవత్సరాలు లోపు వారికి బాల్య వివాహాలు జరుగకుండా చూడాలని, బాల్య వివాహాలను గుర్తించినపుడు వారి యొక్క వయస్సు నిర్ధారణ కోసం బోనఫైడ సర్టిఫికేట్ ఇవ్వాల్సిందిగా ప్రదనోపద్యాయులకు ఆదేశించాలని ఏ డి కి ఆదేశించారు . తల్లిదండ్రులకు, అమ్మాయిలకు కౌన్సెలింగ్ ఇవ్వాలని, అవసరమైతే ఉన్నతస్థాయి అధికారుల సహకారం తీసు కోవాలని అన్నారు. రోడ్ల మీద భిక్షం అడుక్కునే పిల్లలను, చెత్త కాగితాలు వేరుకునే పిల్లలను కూడా గుర్తించి పాఠశాలలలో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని, లేబర్, విద్యాధికారులకు సూచించారు.గ్రామస్థాయిలో ఉండే పోలీస్, అంగన్వాడీ, విద్య, వైద్య అధికారులతో సమావేశాలు నిర్వహించి బాల్య వివాహాలు వల్ల కలిగే అనర్థాలు, నష్టాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. బడి బయట పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించడం మరియు పునరావాసం కల్పించి, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని తెలిపారు. పిల్లలు పని చేస్తున్నటువంటి అన్ని ప్రదేశాలలో దాడులు నిర్వహించాలని ,యజ మానులపై కేసులు నమోదు చేయాలనీ కార్మిక శాఖ అధికారిని ఆదేశించారు. రక్షించబడిన ఆడ పిల్లలను కె జి బి వి లో, మగ పిల్లలను అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో చేర్పించాలని విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. తల్లి తండ్రులను కోల్పోయిన పిల్లలకు స్పాన్సర్ షిప్ ద్వారా అరుహులైన వారికీ ఆర్థిక సహాయం అందించేందుకు జాబితా తయారు చేయమని శిశు సంక్షేమ అధికారిని ఆదేశించారు. అన్ని శాఖల సమన్వయంతో వెళ్లాలని అన్నారు. ఎస్పీ సృజన మాట్లాడుతూ ఆపరేషన్ ముష్కాన్ టీం లో పోలీస్ సిబంది ఉంటారని, పిటీషన్ ఇస్తే కేసులు రిజిష్టర్ చేస్తామని , నెల వరకు అన్ని శాఖ ల అధికారులు సమన్వయంతో పని చేయాలనీ అన్నారు. గ్రామాలలో అన్ని శాఖల అధికారులతో ఏర్పాటయ్యే సమావేశాలకు హాజరై పోలీస్ శాఖ పరంగా వారికి అవగాహన కల్పించేందుకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో, శిశు సంక్షేమ అధికారిణి ముశా యిధ బేగం, విద్యా శాఖ ఏ డి ఇందిర, , జిల్లా వైద్యాధికారి డాక్టర్ శశికళ, కార్మిక శాఖ అధికారి మహేష్ కుమార్, సీడబ్ల్యూసీ చైర్మెన్ సభ్యులు సహదేవుడు, జయభారతి, శైలజ, శ్వేత ప్రియదర్శిని, రమేష్ బాబు, వెంకట్ రెడ్డి, హేమలత నర్సింహులు, రవి తదితరులు పాల్గొన్నారు.

రూ. 600ల వేతనం చెల్లించాలి : ఏఐపీకేఎంఎస్

నారాయణపేటటౌన్ : వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం కనీస వేతనం రూ. 600 చెల్లించాలనీ అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సలీం, ప్రశాంత్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తదితర డిమాండ్లతో వినతి పత్రాన్ని కలెక్టర్ కోయ శ్రీహర్ష కు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 60శాతం మంది వ్యవసాయ రంగంలో పనిచేస్తున్నారని, 14 కోట్ల మంది వ్యవసాయ కార్మికులు గా ఉన్నారని అన్నారు. సేద్యం ప్రారంభం నుండి విత్తనాలు త్రివి,నాట్లు వేయడం, కలుపులు తీయడం,నీళ్ల పెట్టడం, సస్యరక్షణ,అన్ని పంటల సేకరణ, పంటల కోతలు తదితర పనులు చేస్తూ చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నారన్నారు. పనిచేస్తున్న కూలీలకు పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని, కనీసం రూ.600లు కూలి ఉండాలని చెల్లించాలని డిమాండ్ చేశారు. కూలీలకు సమగ్ర చట్టం అమలు చేయాలన్నారు. వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం ప్రత్యేక యంత్రాంగం ఉండాలని అలాంటి చట్టాలని ప్రభుత్వాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగశీల



వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాములు, జిల్లా సహాయ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా కోశాధికారి హజీమలంగ్, జిల్లా నాయకులు, సాయిలు, చెన్నప్ప, రాజు, నాయకులు యాదగిరి, బీ. నరసింహులు, అంజి, పట్టణ నాయకులు కంచె నారాయణ, అంజి, నారాయణ, బాలకృష్ణ, వెంకట్ రెడ్డి డీ. నరసింహ, ఎస్. సాయికుమార్‌లతో పాటు వందమంది వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందించాలి : పీవైఎల్



నారాయణపేట టౌన్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ రేషన్ షాపుల్లో ప్రజలకు 12 రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా అందించాలని పీవైఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈశ్వర్, ప్రతాప్ డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రగతిశీల యువజన సంఘం (పీ వై ఎల్) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు..జిల్లా కేంద్రంలోని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో జిల్లా కార్య వర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రేషన్ షాపుల్లో ప్రజలకు 12 రకాల నిత్యావసరాల సరుకులు అందించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ఇచ్చేవారని ప్రస్తుత ప్రభుత్వం సరుకులు ఇవ్వడం బంద్ చేశారని అన్నారు.ప్రస్తుతం మార్కెట్లో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగా యని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతుండటంతో సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం రేషన్ షాపుల్లో 12 రకాల వస్తువులు చింతపండు, చక్కెర, గోధుమపిండి, మంచి నూనె, పసుపు, కారంపొడి, మైదాపిండి, కందిపప్పు తదితర వస్తువులను అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం 5 కేజీల సన్న బియ్యం, రాష్ట్ర ప్రభుత్వం, 5 కేజీల సన్న బియ్యం కలిపి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వంట గ్యాస్ సగం ధరకు సబ్సిడీ ఇవ్వాలని, అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు వెంబడే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రగతిశీల యువజన సంఘం (పీ వై ఎల్)రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జులై 3న రాష్ట్ర సివిల్ సప్లై ఆఫీస్ కార్యాలయం హైదరాబాద్ ముందు పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ధర్నాలో ప్రజలు, యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పీ వై ఎల్) ఉపాధ్యక్షులు సిద్దు, జిల్లా సహాయ కార్యదర్శి సలీం, బాలు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇస్మాయిల్, రాము, మల్లేష్, కాశి, తిరుమలేష్, రవి ,కృష్ణ, హనుమంతు, అంబటి అంజి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి : ఎస్పీ

ధన్వాడ : పోలీస్ వ్యవస్థలో పనిచేసేవారు అంకితభావంతో పనిచేయాలని ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ధన్వాడ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్లోని సిబ్బంది పరేడ్ ను పరిశీలించి సిబ్బంది యూనిఫామ్ నిట్‌టర్న్ అవుట్‌ను చెక్ చేసి సిబ్బంది క్రమశిక్షణ కలిగి ఉండి, సమయపాలన పాటించాలని అన్నారు. పోలీస్ సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ అవరణలో మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్లోని రికార్డ్స్‌ని పరిశీ లిం చారు. పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను సీఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో రోజువారిగా నమోదవుతున్న ఫిర్యాదులు, కేసుల రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్ , మెన్ బ్యారెక్, పరిశీలించి పోలీస్ స్టేషన్లో 5ఇంప్లిమెంటేషన్ చేయాలని అన్నారు. గ్రేవ్ కేసులలో జాప్యం లేకుండా త్వరితగతిన నిందితులను అరెస్టు చేసి న్యాయస్థానంలో ప్రవేశపెట్టాలని తెలిపారు. దొంగతనాల నిర్మూలన కొరకు నిఘా ఏర్పాటు చేయాలని, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. రహదారి వెంట డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాలను నివారించడానికి కృషి చేయాలని తెలియజేశారు. ఆర్థిక



నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలి అని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై, 1930 టోల్ ఫ్రీ నెంబర్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులకు భద్రతా, భరోసా కల్పించే విధంగా పోలీస్ వ్యవస్థ ఉండాలని ప్రజలు ఎటువంటి సమా చారమైనా డయల్ - 100 ద్వారా తెలుపవచ్చు అని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్ క్రమపద్ధతిలో ఉంచాలని సీఐ, ఎస్సైలకు సూచించారు. ఈ కార్యక్ర మంలో సీఐ శ్రీకాంత్ రెడ్డి,ఎస్ఐ రమేష్, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు పాటుపడాలి

- చిన్న పిల్లలతో వెట్టిచాకిరీ చేయిస్తే క్రిమినల్ కేసులు
- జిల్లా ఎస్పీ కె. సృజన

జోగులాంబ గద్వాల : బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎస్పీ కె. సృజన పేర్కొన్నారు. శుక్రవారం జూలై 1 నుంచి 31-07-2023 వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ నిర్వహణకు సంబంధించి శుక్రవారం ఐ డీ ఓ సీ కార్యాలయంలో ఎస్పీ కె. సృజన, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్మెంట్, హెల్త్ డిపార్మెంట్ వివిధ డిపార్మెంటు అధికారులు, సిబ్బందితో కలిసి ముస్కాన్ టీమ్- పోస్టర్ లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు గొర్రెల, పశువుల కాపరులుగా, కిరా ణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో పనిచేస్తూ పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న, ఇటుక బట్టీలలో, పౌల్ట్రీ ఫామ్ లలో ఉన్న, మరే ఇతర ప్రదేశాలలో తప్పిపోయిన వదిలివేయబడిన, పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుందని తెలిపారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన, వెట్టిచాకిరీ చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రత్యేకంగా ఒక ఎస్ఐ, నలుగురు పోలీస్ సిబ్బందిని నియ మించడం జరిగిందని తెలిపారు. వీరితో పాటు వివిధ డిపార్మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహిస్తారని, బాలకార్మికులు ఉన్నట్లయితే అలాంటి వా రిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా రిహా బిలిటేషన్ సెంటర్ కు పంపించడం జరుగుతుందని తెలిపారు. రిహాబిలిటేషన్ సెంటర్‌కు



పంపించే ముందు జిల్లా మెడికల్ అధికారులతో టెస్ట్ నిర్వహించాలని సూచించారు.బడి ఈడు కొచ్చిన పిల్లలు బడిలో ఉండాలని, చిన్నపిల్లలు వెట్టి చాకిరికి గురికాకుండా వారి మొహంలో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సూచించారు. శారీరక, మానసిక ,లైంగిక దోపిడీకి గురవుతున్న బాలలను, ఆర్థికంగా దోపిడీకి గురవుతున్న బాలకార్మికులను చూసినప్పుడు, హింసకు బెధిరింపులకు గురవుతున్న వీధి బాలలను చూసినప్పుడు, 1098 లేదా డయల్ 100, ముష్కాన్ టీమ్ ఎస్సై నం 8712670308 ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమా చారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ అధికారి ముసాహిద బేగం గారు, సీడబ్ల్యూ సీ చైర్మెన్ సహ దేవుడు, నరసింహ , డీఎల్ఓ మహేష్, విద్యా శాఖ ఏ. డీ ఇందిర , చైల్డ్ హెల్ప్ లైన్ అధికారి కృష్ణ , వైద్య అధికారి మేరమ్మ, ముస్కాన్ టీమ్ ఇన్‌చార్జి ఎస్సై కేశవ రావు, డీపీ ఆర్వో చెన్నమ్మ, సభ్యులు ఉమ భారతి , జయ భారతి, పోలీస్ సిబ్బంది సుధా రాణి, రాజు, భారత్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ



జోగులాంబ గద్వాల : అర్హులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ కార్మిక సంఘం,తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో గద్వాల పట్టణం, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి గృహ లక్ష్మీ పథకం కింద రూ. ఐదు లక్షల 50 వేలు ఇంటి నిర్మాణం కోసం ప్రతి లబ్ధిదారునికి ఇవ్వాలని అలాగే పట్టణంలో గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇవ్వని వారికి గృహలక్ష్మి పథకం కింద ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని తాహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి డీటీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి మాట్లాడుతూ గద్వాల పట్టణంలో చాలామందికి ఇంటి స్థలాలు లేక అలాగే ఉండడానికి ఇండ్లు లేక చాలామంది పేదలు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, కష్టజీవులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో రాబోయే రోజుల్లో గద్వాల పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజలతో కలిసి ప్రజా ఉద్యమాల ద్వారా ఇండ్లు, ఇండ్ల స్థలాల సాధనకు పోరాటాలు చేపడ్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సీతారాములు, నర్సిములు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేస్కేల్ ఇవ్వాలి..



గట్టు : ఉపాధి హామీ ఉద్యోగస్తులకు పేస్కేల్ ఇవ్వాలని సర్పంచ్ సిద్రామప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని మాచర్ల గ్రామ పంచాయతీలో సర్పంచ్ సిద్రామప్ప ఆధ్వర్యంలో ఉపాధి కూలీలతో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీ ఉద్యోగులు గడిచిన గత 18ఏళ్ల నుంచి వివిధ శాఖలతో కలిసి పని చేయడం జరుగుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని 70 మంది శాసన సభ్యుల ద్వారా వీరికి పేస్కెల్ ఇవ్వాలని సిఫారసు లేఖలను ప్రభుత్వానికి సమర్పిం చినట్లు తెలిపారు. ఉపాధి ఉద్యోగుల న్యాయమైన కోరికను ప్రభుత్వం తీర్చాలని కోరుతూ 200 మంది కూలీలతో కలిసి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ప్రసాద్, కూలీలు విజయ్ కుమార్ , లక్ష్మి , వెంకటమ్మ , శివరాజ్ , అబ్దుల్ , సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

హరితహారాన్ని జయప్రదం చేయండి

ఊట్కూర్ : రాబోయే తొమ్మిదవ విడత హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని జెడ్పీటీసీ అశోక్ గౌడ్ , ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 9వ విడత హరితహారం కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందరూ కలిసి హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని , తదితర అంశాలపై సమీక్ష చేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎల్లా గౌడ్, ఎంపీడీవో కాళప్ప, ఎంపీటీసీలు , సర్పంచ్‌లు, ఎన్ ఆర్ ఈ జీ ఎస్ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

ఊట్కూర్ : రీడింగ్ క్యాంపియన్ ప్రోగ్రాంలో భాగంగా మండలంలోని చిన్నపొర్ల గ్రామంలోని ఎంపీపీఎస్ తెలుగు మీడియం పాఠశాలను ఎంఈఓ వెంకటయ్య శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదిలో విద్యార్థులతో చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీష్ , ఉపాధ్యాయులు ఆనంద్‌తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలకు బీపీ ఆపరేటర్ల అందజేత

గట్టు : జోగులాంబ గద్వాల జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము దరూర్ .మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరీష్ ఆధ్వర్యంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.. రాజు సార్ ఎన్సిడి పై రివ్యూ తీసుకున్నా అనంతరం కొత్త డిజిటల్ బిపి ఆపరేటర్లను అందజేశారు. ఈ బీపీ ఆపరేటర్లు మూడేళ్ల వారంటీతో ఉంటుందని ఒక్కసారి రీఛార్జ్ చేసుకుంటే 400 మందికి బీపీ చూడవచ్చని తెలిపారు. గ్రామాల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 30ఏళ్లు పైబడిన వారందరికీ శిబిరాలు ఏర్పాటు చేసుకొని ప్రజా ప్రతినిధుల సహాయంతో స్క్రీనింగ్ జరగాలని స్క్రీనింగ్ జరిగని సబ్ సెంటర్ల ఏఎన్ఎం లపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఒకటో తారీకు నుంచి పదో తారీకు లోపు ఆశా కార్యకర్తలు తమ పరిధిలోని వారందరికీ మందులు పంపిణీ చేయాలన్నారు. జిల్లాకు కాంబినేషన్ డ్రగ్స్ వచ్చాయని వారి జాబితాను త్వరగా తెలపాలని ఏఎన్ఎం లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్సిడి కోఆర్డినేటర్ శ్యాంసుందర్ , ఎన్సిడి సూపర్వైజర్, మక్సూద్ . ఆరోగ్య సిబ్బంది ఎం.ఎల్.హెచ్.టీ డాక్టర్లు , సీ హెచ్‌ఓ.. హుస్సేన్ ఎన్సీడీ సూపర్వైజర్ స్వర్ణలత, హెల్త్అసిస్టెంట్లు సోమ శేఖర్, వెంకటాద్రినాయుడు, మల్లేష్, వివిధ సబ్ సెంటర్ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.